Reg. No. 1118. విడిపత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL. 30. ANDHRA PATRIKA, MADRAS. TUESDAY. 14-3-1944 No. 29

ఐర్లాండుపై దండయాత్ర ఉద్దేశం అమెరికాకు లేదు

డి వేలరాకు రూజువెల్టు పంపియుండిన లేఖ

లండను, మార్చి 12: డబ్లిను లోని జపాను జర్మనీ రాయబార వర్గములను వెడలగొట్టవలెనని రూజువెల్టు పంపిన సందేశమును డి వేలరా ప్రభుత్వమువారు తుదిసందేశముగ పరిగణించి రనియు, ఈ కోరికను అంగీకరింపకున్న వెంటనే అమెరికాసేనలు ఐర్లండుపై దండయాత్ర ప్రారంభించునని తలచి అందులకై అన్ని సన్నాహములను గావించి రనియు ఒక ప్రత్యేక నిలేఖరి మాకు తంతివార్త పంపుచున్నాడు.

డి వేలరా ప్రభుత్వమువారు రూజ్‌వెల్టు కోరికను నిరాకరించుచు ప్రత్యుత్తరము పంపుటతోపాటు దండయాత్ర నెదుర్కొనుటకు అన్ని సన్నాహములు గావించిరి. సైనిక ప్రాముఖ్యముగల అన్ని స్థలములయందు కాపలా అధికము చేయబడెను. వెంటనే మ్యూనిలో చేరవలయునని డిఫెన్సు వాలంటీరులకు ఉత్తరువులు ఇవ్వబడెను. వీరికి ఆయుధములు కూడ యివ్వబడెను. ఐర్లాండు సేనలుకూడ దండయాత్ర నెదుర్కొనసిద్ధపరుపబడెను. డి వేలరాగారు అపోజిషను వర్గనాయకులను పిలిపించి వారితో కీర్ణకాలం సంప్రదించిరి. ఏ తుణమునందైనను ఐర్లాండుపై అమెరికా సేనల దండయాత్ర ప్రారంభం కావచ్చునని ద్వీపమునందంతయు కదంతుబు వ్యాపించెను.

డి వేలరాకు రూజ్‌వెల్టు పంపియుండిన లేఖ

వాషింగటను, మార్చి 11:—

ఐర్లాండు అమెరికా సంబంధములను విశదపరచుటకై రెండు సంవత్సరముల క్రితం అనగా 1942 సంవత్సరం ఫిబ్రవరి 26 వ తేదిన రూజ్‌వెల్టు డి వేలరాకు పంపిన లేఖను అమెరికా ప్రభుత్వమువారు నేడు ప్రకటించిరి.

శాంతి సమావేశము జరుగు సమయమునకు ఐర్లాండు ప్రభుత్వం తన తాటస్థ్యమును మానుకొనుట ఉచితమని ఆ లేఖలో రూజ్‌వెల్టు డి వేలరాకు హితమొసగిరి. బ్రిటను లోనుంచబడిన అమెరికా సేనలవల్ల ఐర్లండుకు ముప్పువాటిల్లునని తలవకూడదనియు, ఈ సేనలవల్ల ఐర్లండుకు ఒక విధమగు రక్షణ కలుగుననియు, ఐర్లండుపై దండయాత్ర జరుపవలెనను ఉద్దేశం ఏమాత్రంలేదనికూడ రూజువెల్టు ఈ లేఖలో స్పష్టపరిచిరి.

నావలవిషయమై ఐర్లండు కోరిక

8 వేల టన్నుల ప్రమాణముగల ఒక అమెరికా వర్తకనావను కొనుటకు సమ్మతింపవలెనని ఐర్లండుప్రభుత్వమువారు తెలిపిన కోరికను అమెరికా ప్రభుత్వమువారు నిరాకరించుచు 1944 సంవత్సరం జనవరి 6వ తేదిన ప్రత్యుత్తరం పంపినట్లు నేడు అమెరికా ప్రభుత్వంవారు ఒక ప్రకటన గావించిరి. ఇంతకుముందు ఐర్లండుప్రభుత్వమునకు అమెరికా ప్రభుత్వమువారు సప్లయిచేసిన నావలన్నియు ధ్వంసమై పోయినవనియు, ఈ నావలు శత్రువుల సబ్‌మరైనులచే ముంచబడినట్లు పరిగణింపవలసియున్నదనియు, ఆక్సిసురాజ్యములు జరుపుచున్న అత్యాచారములను ఐర్లాండుప్రభుత్వమువారింతవరకు ఆక్షేపించి యుండలేదనియు, ఇప్పుడు కోరబడిన నావకూడ ఇట్టి అపాయమునకే గురికావచ్చుననియు ఈ కారణముల్ల ఈ కోరిక నిరాకరింపబడినదని ఈ ప్రత్యుత్తరంలో తెలుపబడెను.

యుక్రేనులో రష్యా విజయములు

శత్రు రక్షణ శ్రేణుల విధ్వంసము

మాస్కో, మార్చి 12:—

యుక్రేనులో 400 మైళ్ల ముఖమున టారనుపూలునుండి లోయరు నీపరువరకు జర్మను రక్షణశ్రేణులు సంపూర్ణంగ విధ్వంసమొనర్పబడుచున్నవి. ఈ ప్రాంతంలో జరుగుచున్న యుద్ధము ముగియవచ్చుచున్నదనియు, ఈ అపజయాలతో దక్షిణరష్యా నుండి సంపూర్ణంగ హిట్లరుసేనలు వెడలగొట్టబడగల వనియు సైనికనిపుణులు అభిప్రాయ పడుచున్నారు. రష్యాసేనలు ఇంగులెటునది తూర్పు తీరమునంతయు స్వాధీనపరచుకొనియున్నవి. ఆ ప్రాంతంలో రష్యాసేనల విజయాల ఫలితంగ ఖర్సనునందువలెనే ఇచ్చటకూడ జర్మనుసేనలు ఒకవలయమునందు చిక్కుకొనిపోయినవి.

ప్రాస్కురావు గస్యటిను రైలుమార్గము విచ్ఛిన్నమొనర్పబడినట్లు నేటిదినం వార్తలువచ్చినవి. దీనివల్ల ఒడెస్సాలోవు రైలుమార్గములో ప్రాస్కురావు టారనుపూలు మధ్యనున్న రైలుమార్గమంతయు రష్యనుల స్వాధీనమైనట్లు పరిగణింపవచ్చును. తత్ఫలితంగ పోలాండు లోపలికి తప్పించుకొనిపోవు అవకాశం జెనరలు మాన్‌స్టీను సేనలకు తొలగిపోయినది.

ఉమాను నగరానికి పశ్చిమంగాను దక్షిణంగాను రష్యాసేనలు విజృంభించి గేవరాను అను జిల్లా ప్రధాన నగరాన్ని స్వాధీనపరచుకొనినట్లు ఒక ప్రకటన గావింపబడినది. ఈ నగరం బగ్‌నది తీరంగ రుమేనియా సరిహద్దులకు 55 మైళ్ల దూరంలో వున్నది

క్రివాయిరాగ్ ప్రాంతాన రష్యాసేనలు మరికొన్ని జనావాసములను స్వాధీనపరచుకొంటూ అను రైల్వేజంక్షనును స్వాధీనపరచుకొనినట్లు వార్త వచ్చినది.

టారనుపూలు నగరంలో జర్మనుల ప్రతిఘటన తీవ్రంగ వున్నది. జర్మనులు పట్టుదలతో తిరుగుదాడులు జరుపుచున్నారు. నగరవీధులలో ఘోరమగు సంగ్రామం సాగుచున్నది. రిజర్వులు అధికంగ ఈ ప్రాంతానికి తీసికొనిరాబడుచున్నవి

మధ్య యుక్రేనులో రష్యాసేనలు తీవ్రముగ విజృంభించుచు శత్రురక్షణలను విధ్వంస మొనర్చుచున్నవనియు, జర్మనులు ఎచ్చటనున్న ఆయుధ సామగ్రిని అచ్చటనే వదలి వెనుకకు తొలిపోవుచున్నారనియు యుద్ధరంగాలనుండి వచ్చినవార్తలవల్ల విశదమగుచున్నది.

ఇండియా ప్రధాన సైనికకేంద్రం

ప్రధాన ముడిపదార్థాలు ఇండియానుండే వస్తున్నాయి

అమెరికన్ కాంగ్రెస్‌కు రూజ్‌వెల్టు 'అరువు-కవులు' నివేదిక

వాషింగటను, మార్చి 11:—

రూజ్వెల్టు అధ్యక్షుడు 1934 డిసెంబరు మాసాంతానికి అరువు-కవులు వ్యవహారాలనుగూర్చి కాంగ్రెసుకు 14 వ రిపోర్టును ఇవాళ పంపాడు. అరువు కవులు చట్టం ఆమోదించాక ఇది మూడోవర్షంతి. అప్పటికీ ఇప్పటికీ మిత్రసేనల స్థితిలో విపరీతమైన వ్యత్యాసం వుంది. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ గూడా మిత్రసేనలు పురోగమిస్తూనే వున్నయి.

యుద్ధఖర్చులన్నీ డాలర్లలో చెల్లించటానికి వీలుకావని రూజ్వెల్టు తెలిపాడు. స్టాలిన్‌గ్రాడ్, సాలెర్నో, రంగాల్లో, ట్యునీషియా, చాంగ్రాల్లోనూ సంభవించిన ఘోర జనవస్థాన్ని ఎన్నటికీ గూడా ద్రవ్యరూపేణ విలువకట్టటం సాధ్యపడుతుందా?

ఇండియాకు ఎగుమతులు

అరువు కవులు అగ్రిమెంటుప్రకారం 1941 మార్చి 11 వ తేదీనుంచి 1943 డిసెంబరు 31 వ తేదీవరకూ ఇండియాకు 819,472 వేల డాలర్ల విలువగల ఎగుమతులు జరిగినయి. 1941-42 సంవత్సరాల ఎగుమతుల పైన 1943 లో 100 కి 70 వంతులు హెచ్చు పంపడమైనది.

దూరప్రాచ్యయుద్ధరంగ వ్యూహ ప్రాధాన్యాన్నిబట్టి ఆ వ్యూహరచనకు భారతదేశ ముఖ్యస్థితినిబట్టి మన యుద్ధ వ్యూహాన్ని నిర్ణయించుకున్నాం.

జపానుపై యుద్ధానికి భారతదేశం భారీ సప్లయికేంద్రం. ఇండియానుంచి చైనాకు విమానాలద్వారా సప్లయిమార్గంవుంది. పైగా బర్మాలోని జపానుసేనలపై దాడిచెయ్యటానికి భారతదేశం సైనికకేంద్రం అయింది. 1943 డిసెంబరువరకు బ్రిటిషు సేనలకూ, భారతీయసేనలకూ 5540 లక్షల డాలర్ల

2 వ పేజీ చూడుడు

పామీదత్తు అమెరికా గారికి ప్రత్యర్థి

లండను, మార్చి 11:

బ్రిక్మంగ్ హాంలోని స్పాన్‌బ్రోక్ నియోజకస్థానానికి యెన్నికకు ఇండియా మంత్రి అమెరికాగారికి ప్రత్యర్థిగా ఆర్. పామీదత్తు గారిని నిలబెట్టుటకు ప్రయత్నములు జరుగుచున్నవని నాకు బాగా తెలుస్తున్నది.

హిందూ స్వ. వి.

బ్రిటను ఐర్లాండుల మధ్య రాకపోకల నిషేధం

సైనిక కారణముల ననుసరించి నిర్ణయం

బ్రిటిష్ ప్రభుత్వపు ఉత్తరువులు

లండను, ఫిబ్రవరి 12:—సైనికకారణముల ననుసరించి బ్రిటను ఐర్లండులమధ్య రాకపోకలను నిషేధించుచు నేటిదినం ఉదయం బ్రిటిష్ ప్రభుత్వంవారొక ఉత్తరువును ప్రకటించిరి.

ఈ ఉత్తరువు ఐర్రాజ్యమునకేగాక ఉత్తర ఐర్లండుకు కూడ అనగా ఆ ద్వీపమునకంతయు వర్తించును. కాని వర్తకమునకు, జాతీయ అవసరములకు కార్యములకు, కొన్నిప్రాముఖ్యమగు కారణముల ననుసరించి ప్రయాణము తప్పనిసరియైనప్పుడు మాత్రము ప్రయాణమునకు పర్మిటులు ఇవ్వబడును. ఈ ఉత్తరువు మార్చి 13 నుండి మరొక ఉత్తరువు పుట్టువరకు అమలునందుండును.

యుద్ధరహస్యాలు శత్రువుకు తెలుపకూడదను ఉద్దేశం

డబ్లినులోని జపాను జర్మను రాయబార వర్గాలను వెడలగొట్టవలెనని రూజ్‌వెల్టుగారు వించిన సూచనకు డి వేలరా ప్రభుత్వం నిరాకరించుటచే బ్రిటిషుప్రభుత్వమువారు ఇట్టి ఉత్తరువు ప్రకటించిరని లండనులో అభిప్రాయం వ్యాపించినది. కాని బ్రిటిషుప్రభుత్వ నిర్ణయమునకు ఇదేకారణమని అధికారిత్వా గ్రహపడలేదు. రెండవరంగ ప్రారంభానికై అన్ని ఏర్పాటులు ముగియవచ్చుచున్న ఈ సమయంలో యుద్ధ సంబంధమగు రహస్యాలు శత్రువుకు చేరకుండుటకై బ్రిటిషు ప్రభుత్వమువారు తప్పనిసరిగా ఇట్టిచర్య తీసికొనవలసి వచ్చినది. బ్రిటనులోని యుద్ధపరిశ్రమలలో జీతములు అధికముగ ఇవ్వబడుచుండుటచే వేలకొలది ఐర్లాండు ప్రజలు బ్రిటనుకు వలసవచ్చి ఫాక్టరీలలో పనిచేయుచున్నారు. 1941 వ సంవత్సరమున ఐర్లాండునుండి బ్రిటనుకు వలసవచ్చినవారి సంఖ్య 27401. 1942 వ సంవత్సరములో 38415 మంది వలసవచ్చిరి. నిర్ణీతకాలం పనిచేసిన పిమ్మట వీరు సెలవుపై స్వదేశము వెళ్లుచుందురు. బ్రిటిషు సైనికదళములలో చాదాపు 3 లక్షలమంది ఐర్లాండు ప్రజలు సైనికులుగ చేరి పనిచేయుచున్నారని తెలియుచున్నది. అంతేకాక ప్రతిదినము స్టీమర్లలో నాలుగువేలమంది ఒక ద్వీపమునుండి మరొకద్వీపమునకు ప్రయాణమొనర్చుచున్నారు. ఇంత విరివిగ రాకపోకలు జరుగుచున్నందున ఐర్లండులోని శత్రువుల ఏజంటులకు యుద్ధరహస్యములు చేరుటకు ఎన్నో అవకాశములున్నవి. ఈ కారణముల ననుసరించి బ్రిటిషు ప్రభుత్వమువారు ఈ విధముగనిర్ణయించు కొనిరని చెప్పవచ్చును.

రూజువెల్టు కోరికను డి వేలరా నిరాకరించుటచే ఐర్లండుకు సరకులను పంపుట ఇకమీద జరుగదనికూడ తోచుచున్నది. అంతేకాక రెండవరంగము ప్రారంభించుటకై విపుల సన్నాహములు జరుగుచున్న ఈ సమయంలో అన్ని నావలను ఈ కార్యమునకై ఉపయోగింపవలసి యుండును. ఐర్లండుకు సరకులతో నావలనుపంపి నావలను నావికులను అపాయమునకు గురియగునట్లు చేయుటకు బ్రిటిషు ప్రభుత్వమువారు ఇష్టపడరనే చెప్పవచ్చును. ఐర్లండుకు కావలసిన నూనె పెట్రోలు బ్రిటిషునావలద్వారానే సరఫరా యగుచున్నది. కెనడానుండి గోధుమలు, అమెరికా సంయుక్తరాష్ట్రములనుండి యంత్రసామగ్రి ఐర్లండుకు దిగుమతి చేయబడుచున్నది. ఈ సప్లయిలు ఆపుదల చేయబడిన ఐర్లండుకు క్లిష్టస్థితి ఏర్పడునని చెప్పవచ్చును.

ప్రస్తుతం బ్రిటను కర్మాగారాలలో పనిచేయుచున్న ఐర్లాండు కార్మికులు సెలవుపై ఐర్లండుకు పోవుటకు పర్మిటులు ఇవ్వబడుచున్నవి. ఇకమీద ఇట్టి పర్మిటులు ఇవ్వబడవు. వ్యాపార కార్యములకై ఐర్లండుకు పోవలసిన వారికి ప్రయాణం అవసరమని ప్రభుత్వాధికారులవద్ద సర్టిఫికేటు పొందిన మీదటనే పర్మిటులు ఇవ్వబడును. సైనికారణములనుబట్టి ఈ నిర్బంధములు విధింపబడినవనియు, ఈ అవసరములు తీరిపోయిన వెంటనే ఈ నిర్బంధములు తొలగింపబడునని యు అంతవరకు యుద్ధావసరమని వీటిని అందరు సహించుచుండవలయునని ప్రభుత్వ ప్రకటనయందు కోరబడినది.

ఆర్థిక చట్టనిరాకరణసూచన

ప్రతికూలపక్షముల సంయుక్త కృషి

(స్వకీయవిలేఖిని)

ఢిల్లీ, మార్చి 13:—

కేంద్రశాసనసభలో బడ్జెటుపై విమర్శ నేడు ప్రారంభమగును. ఆనాడు పూర్తిగ కాంగ్రెసుపక్షమువారి కోతప్రతిపాదనలపైనే చర్చజరుగును. కార్యనిర్వాహక వర్గం డిమాండులో రెండు కోతిప్రతిపాదనను, సప్లయిలు నిరాకరించుట, రాజకీయ ఖైదీలస్థితినిగూర్చి విమర్శించుటకు యీ కోతలు సూచింపబడినవి. 14 తేదీ అంతా ముస్లిము లీగువారు, నాల్గు కోతలు ప్రతిపాదించుచు, కేంద్ర ప్రభుత్వవ్యయం సరిచూచుటకు శాసనసభ ఉపసంఘాన్ని నియమించాలనియు, హజ్ యాత్రికులకు సౌకర్యాలివ్వాలనియు, ఉద్యోగాలలో ప్రత్యేక సంఘాభిమానాలు చూపాలనియు, రాయితరు, వార్తా సంఘములకు ధనసహాయం చేయరాదనియు కోరుదురు. 15 తేదీ మధ్యాహ్నము డిఫెన్సు నిబంధనల దుర్వినియోగం గూర్చి, జోక్లపరఫరా గూర్చి జాతీయపక్షమువారు విమర్శింతురు; ఏప్రిల్‌కి రెండు సభ్యులు 16 తేదీ 2 గంటలు విమర్శింతురు. జోషి గారు, జమ్నాదాసు మెహతాగార్లు కార్మికులగూర్చి, కనుపుధర్మాలగూర్చి కోతలు సూచించిరి.

16 వ తేదీన డిమాండులు ఓటునకు వచ్చినపుడు అన్నింటిని నిరాకరించుటకు ప్రతికూల పక్షసభ్యులు ఉద్దేశించి బలం చేకూర్చుకొనుచున్నారు. ప్రతికూలురంతా వస్తే ఆర్థికచట్టం నిరాకరింపబడవచ్చును.

రుమేనియా సంధి ప్రయత్నములు

అంకారా, మార్చి 17: 74 ఏళ్ల వృద్ధుడు ప్రిన్స్ స్టిర్బే అనే రొమానియా రాజకీయ నాయకుడు బుఖారెస్టునుంచి ఇస్తాంబుల్‌కు వచ్చెను. మిత్రనాయకులను సంధికి మరతులను తెలియజేయవలసిందని అడిగినట్లు తెలియుచున్నది. ఇస్తాంబుల్‌లో ఈయనకు మిత్రనాయకులకు సంధి సంభాషణలు సాగినవని రాజకీయవర్గములందు అనుకొనబడుచున్నది. ఈ సంవర్గంలో లండన్-ఇస్తాంబుల్‌ల మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు జరిగినవి. ప్రిన్స్‌స్టిర్బే అంటే నెమ్కా ప్రభుత్వపక్షమున మాట్లాడుచున్నాడా? అను విషయము స్పష్టముగా తెలియదు. కాని, ఈయన తిరిగి బుఖారెస్టుకు వెళ్లనని అనుకొనుచున్నారు. —రాయిటర్

భారత సంస్థానాల సమస్య

అమెరికన్ పత్రికా రచయిత అభిప్రాయం

న్యూయార్క్, మార్చి 12: "భారతదేశంలో 562 సంస్థానాలున్నాయి. వీటిలోని నిరంకుశపాలన బ్రిటిషువారి రాజీ ఒప్పందికలచే సంరక్షింపబడుచున్నది. భారతదేశం ఐక్యమును, స్వాతంత్ర్యాన్ని సంపాదింప ఆశించుటకు ముందు పరిష్కారం కావలసిన ప్రధానసమస్యలలో ఈ సంస్థానాలసమస్య పెద్దది."

అని కేట్ మిచిల్‌గారు న్యూయార్కు-హెరాల్డు ట్రిబ్యూను పత్రికలో ఎడ్వర్డు థామ్సన్‌గారు వ్రాసిన "మేకింగ్ ఆఫ్ ఇండియన్ ప్రిన్సెస్" గ్రంథము సమీక్ష చేయుచూ వ్రాసిరి.

"అప్రకటితమైన అనేక పత్రికలను బ్రిటిష్ అధికారుల రహస్య నివేదికలను వుపయోగించి, 1799-1819 సంవత్సరముల మధ్య ఈస్టిండియాకంపెనీ, బలప్రయోగముతో సంస్థానాధీశ్వరుల నొకరొకర్నిగా ఎలా లోబర్చుకున్నదీ వివరించారు. ఈ విధానమును అమలు జరిపినవారికి అదిలోనే తెల్సు ఇందలి దుష్టశక్తుల గురించి అని థామ్సన్‌గారు ప్రకటించినారు."

దుష్ట ప్రభుత్వమునకు భారతదేశంలో మందు అంతఃపురంలో శాంతియుతమైన విప్లవం లేదా దౌర్జన్యపూరితమైనతిరుగుబాటు.

రాజకీయాధికారంలేక ప్రభుత్వ పరికరములు గ, దేశముపై బ్రిటిషు ప్రభుత్వమును ఏర్పరచుటకు, ఆకాలంలో సృష్టింపబడినవారే నేడు మనంచూస్తున్న సంస్థానాధీశ్వరులని, థామ్సన్‌గారి గ్రంథం తెల్పుతుంది.

2500 రూపాయల ముద్దు

న్యూఢిల్లీ, మార్చి 12

ఒక అమెరికన్ అమ్మాయి ముద్దుకోసమై ఒక సిక్కు కంట్రాక్టరు 2500 రూపాయలు ఖర్చుపెట్టుకొన్నాడంటే ఎంతమంది నమ్ముతారో, ఎంతమంది నమ్మరో! కాని జరిగిందేమో ఇది. వైనాసంకటనివారణనిధి సహాయార్థమై శనిరోజు ఇక్కడ జరిగిన టెన్నిసుపందెముల ప్రదర్శనంలో ఒక అంగముగా వైస్రాయి సంతకమూ, ఇతర పెద్దపెద్ద ఉద్యోగుల సంతకాలూ కలిగిన కొన్ని కాలెన్సోట్లకట్ట ఒకటి వేలం వేయబడింది. అందరికన్నా ఎక్కువ పాటను పాడినవానికి ఒక అమెరికను సుందరాంగి ముద్దు బహిరంగంగా లభించేటట్లు ఏర్పాటు. ఒక సిక్కుయువకుడు మోజుకొద్దీ అందరినీ తలదన్ని ఆనోట్లకట్టను 2500 రూపాయలకు పాడినాడు. ఆ బహుమతి భాగ్యం అతనిపాలనే పడింది. అతడు ఆ బహుమతిని స్వయంగా తీసుకోవడానికి తన కుమారునితోపాటు వేదికమీదికి వెళ్లినాడు. ప్రేక్షకులంతా వింతగా చూస్తున్నారు. వారితో వైస్రాయిదంపతులూ, ఇంకా అనేకమంది పెద్దలూ ఉన్నారు. ఒక అమెరికనుసుందరి సరాసరి వచ్చి, జంకూ గొంకూ లేకుండా ఆ సిక్కుకంట్రాక్టరుకూ, అతని కుమారునికీ కూడా నెన్నొసలుమీద ఒక్కసారిగా గాఢమైన ముద్దు పెట్టుకొన్నది. చెక్కిళ్ల మీద చుంబనముద్రవేయడానికి వారికి తెగబారెడుగడ్డా లుండెనాయెమరి!

ప్రభుత్వ నిర్మాణము ప్రజల చేతులలో ఉన్న ఇతర దేశములకును, మన భారతదేశమునకును పోలికయే లేదు. దీని పరిస్థితి వేరు; వాని పరిస్థితి వేరు. భారతదేశములోని ప్రజ లందరును కలిసికట్టుగా ఏకాభిప్రాయమునకు వచ్చి, ప్రభుత్వము వారికి వారి పద్ధతిని మార్చుకొనుటకై గట్టి ఒత్తిడి కలిగించి నిర్బంధపెట్టవలెను. భారతీయ ప్రతినిధులు నిజమైన భారతీయ ప్రజా ప్రతినిధులు కావలసియున్నచో, భారతదేశములోని ఉత్తమోత్తములుగా ఉండవలసినచో మొట్టమొదట వారు చేయవలసినపని—తమ నాయకులను విడుదల చేయించుట, తమ పౌరస్వత్వములను చలాయించ గలిగిన స్థితిలో వారిని పెట్టుట.

రెండవది: శాసనసభలకు కొత్త యెన్నికలు జరిపించి, వానిలో నూతనరక్తమును పోసి, వానికి కొత్త జవసత్వములు కలిగించుట. స్టేటు కౌన్సిలు, అసెంబ్లీలు యథాప్రకారముగానే నడచుచుండవలెను. ఆ సభలలోని ప్రతినిధులతోనే ప్రభుత్వ నిర్మాణము జరుగవలెను. రాజప్రతినిధి వీలైనంతవరకు ప్రత్యేకాధికారములను వేసి గాని ప్రయోగించక, కేవల మెంక సామ్రాజ్యపు పెద్దగా వ్యవహరించవలెను.

ప్రజాప్రతినిధులతో ప్రభుత్వ నిర్మాణము జరుగవలెను

అధికారులకు శ్రీనివాసశాస్త్రిగారి విజ్ఞప్తి

బొంబాయి, మార్చి 12:

ఈ ఊరిలోని దాక్షిణాత్య సంఘమువారు రైటానరబుల్ వి. యస్. శ్రీనివాసశాస్త్రిగారికి నేడొక ఘనమైన సన్మానము చేసిరి. ఆ సభలో ప్రస్తుత రాజకీయములనుగురించి ప్రసంగించుచు శ్రీ శ్రీనివాసశాస్త్రిగారు డిటెన్షనులోనున్న భారతీయ నాయకులందరిని విడుదల చేయవలెననియు, కేంద్ర-రాష్ట్రీయ శాసనసభల కన్నిటికిని త్రొత్త ఎన్నికలు జరుపవలెననియు, కేంద్రములో ప్రాతినిధ్యప్రభుత్వమును నెలకొల్పవలెననియు, అనుకొన్నదానికంటె చాలత్వరగానే సమావేశముకానున్న శాంతిమహాసభకు ప్రతినిధులుగా వెళ్లుటకు తగినట్టి భారతీయ ప్రజాప్రతినిధులను నియమింపవలెననియు కోరిరి.

శాస్త్రిగారు తమ ఉపన్యాసము నింకను ఈవిధముగా సాగించిరి: "ఇకముందు ప్రపంచములో యుద్ధమనుమాటయే లేకుండ పూర్తిగా దానిని తుడిచి పారవేయవలసియున్నది. ముందుముందు జరుగవలసిన పనులనుగురించి చక్కని యోచనలూ, ఊహలూ గల స్త్రీపురుషుల కందరికిని తత్సంబంధమైన చర్చలలో పాల్గొనుటకు పూర్తిగా అధికారముండితీరవలెను. నేడు యుద్ధమునకై ఉపయోగించుచున్న ద్రవ్యమును, బుద్ధిని, ప్రతిభను, ఇతర యావత్సంపదలను, యావదవకాశములను శాంతిసాధనకు ఉపయోగింప గలిగినయెడల మనము సాధింపరాని కార్యమేది? కాబట్టి, మానవ వ్యవహారములలో యుద్ధము ఒక అనివార్యమైన, తీసివేయగూడని అంశమని నమ్ముచున్నట్టి వ్యక్తులను ఆ శాంతిసభలో పెత్తనమునకు నిలుపుట మహాఘోరము. శాంతికాముకులు, సాధు వర్తనులు, నుంచి పలుకుబడిగలవారును అయిన వ్యక్తులనుచూచి అయిదారుసరిని గనుక యుద్ధనిర్వాపణ ప్రయత్నములకై శాంతిసభలో వేదికమీద మనము నిలుపగలిగితిమా, యుద్ధము యుద్ధము అని ఉబలాటపడెడి కఠినహృదయములను గూడ సునాయాసముగా మెత్తపరచవచ్చును. కాబట్టి, తన హృదయపు లోతులను బాగుగా ఎరిగి, తన మనస్సును, తన హృదయమును విశదముగా, నిరాక్షేపముగా వెల్లడింపగలిగినవారినే భారతదేశము ఆ శాంతిసభకు తన ప్రతినిధులుగా పంపవలసియున్నది.

S. S. S.

కొందరు దాచిపెట్టుట,

అక్రమలాభమొందుట,

కొందరు తిండిదొరకక ఇస్తుపడి వుండుట

వీటిని జయించటానికి ఉత్తమ మార్గం

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు కొనండి.

S. S. S.

వ్యాపారస్థులకు రైతులకు

లాభకరమైన తరుణము

ఇతరమైన, కనిమను పద్ధతిని అన్ని సరుకులు తక్కువగా

సప్లయి చేయబడును.

పెనలు, కందులు, మినుములు, ఆముదాలు, పత్తిగింజలు

మిర్చి, నువ్వులు, దూది, వేరుశనగ పప్పు, జనసనార

ఆముదం పిండి, వేరుశనగ పిండి, నువ్వుల తెలగపిండి, ఆముదం, వేరుశనగ నూనె

వివరములకు:

మాగంటి అంకినీడు అండ్ కంపెనీ,

జనరల్ మర్చంట్సు & కమిషన్ ఏజంట్సు, వరంగల్, (నైజాము)

టెండరు

మచిలీపట్నం మునిసిపాలిటీ

పబ్లిక్ హెల్తు సానూనులు వగైరా

కన్సర్వెన్సీ వగైరాలకు ఎద్దులు, బండ్లను లోనివ్వాల్సను, బండ్లను 1944-45 సం॥నకు సరఫరాచేయుటకు సీలువేసిన టెండర్లు 25-3-44 తేదీ మునిసిపల్ ఆఫీసులో సా॥ 5 గం॥ల వరకు యెక్జిక్యూటివు అధికారిచేగాని వారివల్ల అనుమతింపబడినవారిచేగాని తీసికొనబడును. ఒక్కొక నోటీసుకు రు. 0-4-0 వంతున చెల్లించి మునిసిపల్ ఆఫీసులో దరఖాస్తులుగా వివరములన్నియు తెలిసికొనవచ్చును.

(సం) మహమ్మద్ అన్వర్ హుస్సేన్,
కమీషనరు.

యేలము నోటీసు

శ్రీ విజయనగరం ఎస్టేటు యిలాకా ఆనందపురం ఎ, బి తాణాలకు చెందిన అడ్డూరు, బంగారమ్మపాలెం, వేటజంగాలపాలెం, అసకపల్లి, కుంచంగివగైరా గ్రామముల తాలూకు సుమారు యే 2000 లు వగైరా భూములు బహిరంగముగా అనకాపల్లి తాణా ఆఫీసులో 27-3-44 తేదీని శ్రీ ఎస్టేటు కలక్టరువారు స్రీమియముకు వేలం వేయుదురు. కావలసిన వివరములు అనకాపల్లి తాణా ఆఫీసులోనూ, శ్రీఎస్టేటు కలక్టరువారి ఆఫీసులోను తెలుపబడును.

(సం) కె. ఎస్. అనంతరామన్,
ఎం.ఏ, ఐ.సి.ఎస్., యెస్టేటు కలెక్టరు.

నోటీసు

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు
దావా నెం. 5176 of 1943

వాది:-అల్లాడి సుబ్రహ్మణ్యం,
ప్రతివాది:-తాటికోల సుబ్బయ్య, నెల్లూరుజిల్లా, పొదూర్ పోస్టు, పొదూర్ గ్రామంలోని తాటికోల సుబ్బయ్యకు.

పై దావా రు 856-7-9లు రాబట్టు కొనుటకు వేయబడినంత సదరు దావా చీఫ్ జడ్జీగారి యెదుట 15-3-44 తేదీ విచారణకు వాయిదా వేయబడినది. ఆ రోజు నీవు కోర్టుకు హాజరు కానియెడల సదరు దావా నీ పరోక్షమున విచారింపబడి తీర్మానింపబడును.

ఏ. సుబ్రహ్మణ్యం,
వాదితరపు అడ్వకేటు.

టీ రోజ్
వాడుక కనువైన
స్నానపు సబ్బు

స్నానానికి సమయమైనప్పుడు చిన్నపిల్లలు, నవ్వుతూ పిల్లికూనలుగా ఆడుతుంటారు. కాని "టీరోజ్" సబ్బు చేతులో నుంచి జారిపోదు. తెలివిగా చేయబడినదాని ఆకారం తల్లి చేతిలో సరిగ్గా అమరును. దానిపై వైపు, పుచ్చెత్తుభాగము రుద్దుటకు అనుకూలంగా నుండును.

"టీరోజ్" సబ్బు బిడ్డల మృదువైన చర్మానికి ప్రశస్తమైనది. అది రుద్దిన కొలది సురుసురువచ్చి, మురికిని పూర్తిగా పోగొట్టును. నేడే ఒక బిళ్ళ తెచ్చుకొనుడు.

అన్నిచోట్ల అమ్మబడును.

Bombay Soap Factory
ESTD. 1904.
Office & Showroom —
105, Abdul Rehman St., BOMBAY.

కుష్ఠు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు
గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో.
(రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

పాలసుగంధితైలం
సవామేహము, మేహపొక్కలు, మచ్చలు, చర్మరోగములు. కీళ్లవాపులు మొదలగువాటిని బాధించుచుటలో వజ్రాయుధం
20 తు॥ డబ్బి రు. 1-12-0 వి. పి. రు. 0-9-0.
పి. శివ & అండ్ కంపెనీ,
ఆయుర్వేద సదనము, పెరేపేట, నెల్లూరుజిల్లా,
మదరాసు ప్రాంతము:—7, పెద్దమొదలి వీధి, వాకాడు,
పెట్టు టాపిక్ ఎదురుగ.

గంటల పంచాంగం

స్వభాను సం॥ ఫాల్గుణ బ॥ చవితి
1944 సం॥ మార్చి 14 మంగళవారము

మం॥చ ఉ 11-31 స్వాతి మ2-18 వర్జ్యం రా 8-8 ల 9-47 కు.

బు॥ పంచమి మార్చి 15 బుధవారం

బు॥ పం ఉ11-42 విశా మ 3-4 వర్జ్యం రా 7-10 ల 9-47 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ ఫాల్గుణ బ॥ చవితి
మంగళవారము

టర్కీ, ఐర్లెండుల తాటస్థ్యం

వీలైనంత త్వరలో జర్మనీని వోడించి ఐరోపాయుద్ధం ముగింపు చేయాలని బ్రిటను, అమెరికాప్రభుత్వాలు తొందరపడుతున్నవి. ఇది వరకంతా ఆత్మరక్షణ ప్రయత్నంలో వుంటూవచ్చిన మిత్రులకిప్పుడు భూమ్యాకాశ సముద్ర రంగాలు మూడింటనూ జర్మనీతో డీకొంటానికేగాకుండా, దెబ్బతియ్యటానికి కూడా చాలినంత బలసమృద్ధి చేకూరింది. జర్మనీని గాని, జర్మను ఆక్రమిత రాజ్యాలను గాని ముట్టడించటానికి మిత్రులకు ప్రస్తుతం రెండవకాశాలున్నవి. మొదటిది పడమటిదిశను రెండో రంగం ప్రారంభించి ఫ్రాన్సుమీదుగా జర్మనీపైకి సరాసరి సేనావాహినులను నడిపించడం. రెండవది మధ్యధరా యావత్తూ నిష్కంటకంగా చేయబడింది కాబట్టి ఈ రంగంనుండి బాల్కనురాజ్యాలపైకి దాడిచేయడం. బాల్కను దండయాత్రకు టర్కీ సహాయం చాలా అమూల్యం. అదుచేత ఏ విధంగానైనా తటస్థరాజ్యమైన టర్కీని తమవైపు తిప్పుకోటానికి ఇటు బ్రిటనూ, అటు జర్మనీకూడా శాయశక్తులా తంటాలు పడుతున్నవి. టర్కీ తన వైపు లేకున్నా, మిత్రమండలి పక్షం చేరకుండావుంటే చాలునని హిట్లరు తలంపు. మధ్యధరా రంగం పూర్తిగా తమ వశమైన తరువాత టర్కీని తమ వైపుకు తిప్పుకోటానికి బ్రిటను అమెరికాలు తీవ్ర ప్రయత్నాలు చేసినవి. అడాణా, అంకారా, కెయిరో సమావేశాల సంరంభం ముఖ్యంగా ఇందుకొరకే తటస్థరాజ్యంగా వున్నంతవరకు బాల్కను దండయాత్ర నిమిత్తం సైనికస్థావరాలు సరఫరా జెయ్యడం గానీ, తదితర మిలిటరీ సౌకర్యాలనుగాని టర్కీ మిత్రులకు చేయలేనంది. పోనీ, టర్కీని సాంతంగా యుద్ధంలోకి దింపి తమవైపు పోరాడేట్టు చేదామని కూడా బ్రిటను ప్రయత్నించకపోలేదు. అందుకే ఈ మధ్య టర్కీ, బ్రిటిషుసైనికాధికారులు అంకారాలో సంప్రదింపులు ప్రారంభించారు. అయితే, ఈసంప్రదింపులు కొంత సాగుతూ వచ్చి అగస్మాత్తుగ విరమించబడినవి. ఇంతవరకు వొడ్డున కూర్చున్న టర్కీ ఇప్పుడు ప్రత్యక్షంగా మార్గంలో కొచ్చి, మిత్రపక్షం వహించి పోరాడితేయితే, జర్మనీని నిగ్రహించటానికి తగినంత ఆయుధసామగ్రిని తనకు అందజేయవలసిందిగా బ్రిటను అమెరికాలను టర్కీ కోరింది. తాము సరఫరా జేస్తామన్న ఆయుధ సామగ్రిలో ఇంతవరకు నూటికి ఆరువంతులు మాత్రమే బ్రిటను, అమెరికాలు టర్కీకి అందజేసినట్లు తెలుస్తున్నది. ఈ విషయంలో సంభవించిన అభిప్రాయభేదాలే టర్కీ, బ్రిటిషు పైనికసంప్రదింపులు హఠాత్తుగ నిలిచిపోవటానికి కారణమని వూహించబడుతున్నది. బ్రిటిషు అధికారవర్గాలు కాదన్నప్పటికీ, ఇదే సమయంలో బ్రిటనులోని టర్కీరాయబారి రాజీనామా యివ్వడం మరింత అనుమానానికి ఆస్పదమౌతున్నది.

టర్కీసైఖరే మిత్రుల కొకవంక తలనొప్పి కలగచేస్తూ వుంటే ఇంతలో ఐరిషుసమస్య వొకటి కొత్తగా తలయెత్తింది. తనను ఆనుకొనివుండే ఐర్లండుదేశం తటస్థంగా వుండటం ఆదినుంచీ ఇంగ్లండుకు కంటిలోనలుసుగానే వుంది. కాని, ఆరు నూరైనా డీవెలరా తన తటస్థవైఖరిని విడనాడనని పట్టుబట్టాడు. బ్రిటను, అమెరికా లిప్పుడు రెండవరంగం ఉపక్రమించటానికి సర్వమూ ఆయత్తం చేసుకుంటూ వుండటం చేత తమ ప్రయత్నాలు లేశమాత్రం కూడా శత్రులకు తెలియకుండా జాగ్రత్త వహించడం సహజమే. డబ్లిను నగరంలో వుండే జర్మనీ, జపాను రాయబార వర్గాలద్వారా వారి యుద్ధరహస్యాలు శత్రువులకు అందజేయబడేందుకు అవకాశమున్నదనీ, ఈ విధంగా అనుమానించటానికి ఇదివరకు కొన్ని సంఘటనలు సంభవించినవనీ, అందుచేత ఐరిషు ప్రభుత్వం అక్షరాజ్యప్రతినిధులను తమ దేశంలోనించి పంపించివేయవలసిందిగా అమెరికా అధ్యక్షుడు డీవెలరాకు తెలియజేశాడు. ఇంతవరకూ అమెరికా ఐర్లెండు దేశాల మధ్య వర్తిల్లుతూ వచ్చిన అన్యోన్యతను బట్టిగానీ, ఆర్థికంగా కొంతవరకు ఐర్లెండు అమెరికా సహాయసంపత్తిమీద ఆధారపడివుండటం చేతగానీ, బ్రిటను మాటకంటే, అమెరికా మాటను ఐరిషు ప్రభుత్వం పాటించడం సహజం. అందుచేతనే బ్రిటిషుప్రభుత్వం కూడా ఈ హెచ్చరికను బలపరిచినప్పటికీ, అమెరికాయే ముందుగా సర్దుతీసుకుంది. కాని, డీవెలరా మాత్రం భల్లూకపట్టు పట్టాడు. కనప్రభుత్వం తరఫున రూజ్వెల్టుకు అందజేసిన జవాబులో డీవెలరా అమెరికావారు తమపై చేసిన ఆరోపణలను నిరాకరించి, ఐరిషు ప్రభుత్వంయొక్క తటస్థ వైఖరిని సమర్థిస్తూ, 'మిత్రరాజ్యాల సఖ్యతా, సౌమనస్యాలను ఐర్లండు కోరుతున్నప్పటికీ, ఐర్లండుపైన మిత్రరాజ్యాలు చర్య పుచ్చుకొంటాననే భయం చూపిస్తూ ఐర్లెండు తన వైఖరిని మార్చుకోదని మర్యాదగానూ, బింకంగానూ మందలించాడు.

లక్షలకొలది ఐరిషు ప్రజలిప్పటికీ బ్రిటనులో నివసిస్తున్నారు. బ్రిటిషు కర్మాగారాల్లోనూ, బ్రిటిషుసైన్యంలో కూడా ఐరిష్ప్రజ లెంతోమంది పనిజేస్తూవున్నారు. వీరిద్వారా తమ సహాయాలు బయటపడవచ్చునన్న అనుమానంవల్ల బ్రిటను, ఐర్లండుల మధ్య రాకపోకలను బ్రిటిషుప్రభుత్వం నిషేధించింది. మిత్రరాజ్యాల కోరికకు సమ్మతించనిచో, ఐర్లండుపైన సైనిక చర్య ఏమీ పుచ్చుకోమని రూజ్వెల్టు డీవెలరాకు అభయమిచ్చినా, ఐర్లండుపైన అమెరికా ఆర్థికంగా వత్తిడి తీసుకరావచ్చు. కాని, అంతమాత్రాన డీవెలరా తన పట్టిన పట్టు వదులుతాడని అనుకోటానికి ఆధారం కనిపించదు. ఏమైనప్పటికీ డీవెలరా కిది గొప్పపరీక్షా సమయమనటానికి సందేహంలేదు. ఐరిషు ప్రజలు డీవెలరా కివ్వగల మద్దతుపైన డీవెలరా యొక్క భావి వైఖరి ఆధారపడి వుంటుంది.

కస్తూరిబాయి స్మారకనిధి వసూలు

న్యూఢిల్లీ, మార్చి 12:

శ్రీమతి కస్తూరిబాయి గాంధీ జాతీయ స్మారకనిధి కార్యదర్శియైన ఎ. వి. శక్కరు గారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

"కీర్తిశేషురాలైన శ్రీమతి కస్తూరిబాయి గాంధీ జ్ఞాపకార్థముగా 75 లక్షల రూపాయలనిధిని వసూలుచేసి, గాంధీజీకి 75-వ జన్మదినోత్సవము నాడు సమర్పింపవలెనని మొన్న 9 వ తేదీనాడు కొంతమంది పెద్దలు ప్రజలకు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని, ఆ వసూళ్లు చేయవలసిన విధానమును గురించిన వివరముల నిక్కడ తెలుపుచున్నాను. ఈ నిధికి సంకల్పించినవారును, దీనిపట్ల సానుభూతి కలవారును అందరును వెంటనే దేశమంతట ఈ వసూళ్లు చేయుటకు ఏర్పాట్లు చేయవలసియున్నది. సగదు వసూళ్లు మాత్రము బొంబాయిలోని ప్రధాన కార్యాలయమునుండి అచ్చు రసీదులు వారి వారికి చేరిన పిమ్మట మాత్రమే చేయవలెను. ఆ పనికూడ త్వరత్వరగా జరుగుచున్నది. ఈ నిధిసేకరణ పూర్తిగా సెప్టెంబరు ఆఖరులోపల ముగియవలసియున్నది. కావున క్షణమాత్రము కూడ వృథాచేయుటకు వీలులేదు.

ఈ వసూళ్లకు తాత్కాలికముగా ఈ క్రింది ప్రణాళిక నిశ్చయింపబడినది. వివిధ రాష్ట్రీయ సంఘములు ఈ నెలాఖరులోపల సర్మాము కొనున్నవి. అక్టోబరు 2-వ తేదీలోపల, 9-వ తేదీనాటి విజ్ఞప్తిలో తెలిపినట్లు, ఈ నిధి తప్పక 75 లక్షలకు చాటునని విశ్వసింపబడుచున్నది.

సర్వ సామాన్యముగా ఈవసూళ్లన్నియు ఆయా భాషాప్రయుక్త రాష్ట్రాలలో నిర్మాణముకానున్న రాష్ట్రీయ సంఘముల వారే చేయుదురు. అటువంటి సంఘములే భారతదేశ సంస్థానాలలోకూడ ఏర్పాటు చేయబడును. ఈ ప్రదేశ సంఘము ఆయా రాష్ట్రాలలోను, సంస్థానాలలోను ఉన్న సానుభూతిదారులను వెంటనే ఈ సంఘములను ఏర్పాటుచేయవలసినదిగా కోరును. ఈ ఉపసంఘములన్నియు కేంద్ర సంఘమునకు బాధ్యతవహించియుండును. కేంద్రసంఘమువారు ఎప్పటికప్పుడు ఈఉపసంఘములకును, ఈ వసూళ్ల పనిలో పాటుపడుచున్న వ్యక్తులకును సలహాలిచ్చుచుందురు. రాష్ట్రీయసంఘములు అనలంబింపవలసిన నిబంధనలను ఆయాసంఘముల వారే తమకు తమకు అనుకూలమైన రీతిగా ఏర్పాటుచేసుకొందురు. అవసరమైనచో వారు జిల్లా, తాలీకు, పట్టణసంఘములను కూడ స్థాపించుకోవచ్చును. పెద్దపెద్ద పారిశ్రామిక కేంద్రములందు స్వతంత్రముగా వసూళ్లు చేసి, సరాసరి కేంద్రసంఘమునకు పంపుటకు వీలుగా అక్కడక్కడ ప్రత్యేక సంఘములుకూడ నియమింపబడును. కాని వారి వసూళ్లుమట్టుకు చివరకు ఆయారాష్ట్రములలెక్కలోనికే చేరిపోవును. బొంబాయి, మద్రాసువంటి ప్రత్యేక పరిస్థితులుగల చోట్లలో ప్రత్యేకముగా వేరేసంఘములు ఏర్పాటుచేయబడును. ఈ నిధికి తోడ్పడదలచుకొన్న దేశాంతర వాస్తవ్యులైన భారతీయులనుండి వసూళ్లు చేయుటకుకూడ తగిన యేర్పాట్లు చేయబడును. అచ్చు రసీదులు ఈ క్రింది మొత్తములకు తయారు చేయబడుచున్నవి. రూ. 1; 5; 10; 50; 100; 500; 1000; 10,000; 25,000; 50,000; 1,00,000. ఈ రసీదులకు వరుసనంబర్లు వేయబడియుండును. ఈ రసీదులు తప్ప ఇతర రసీదులు చెల్లవు. ఈ రీతిగా వసూలైన మొత్తము నిధి పేరట సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ ఇండియా, యునైటెడ్ కమర్షియల్ బ్యాంకులలోను, వాటి శాఖలలోను, ఇంకను ఆయా రాష్ట్రీ, సంస్థాన, ప్రత్యేక సంఘములు ఎన్నుకొను బ్యాంకులలోను జమ కట్టబడును. కాని, లెక్కలన్నియు నుట్టుకు కేంద్రసంఘమువారి అధీనములో మాత్రమే ఉండును. రాష్ట్రీయ, తదితర సంఘముల ఖర్చులన్నియు కేంద్రసంఘము వారే భరింతురు. చెక్కులు, పోస్టల్ ఆర్డర్లు పంపువారు వాటిని క్రాసుచేసి, కస్తూరిబాయి గాంధిస్మారకనిధి పేరట ఆయా రాష్ట్రీసంఘములకు పంపవలెను. విరాళములిచ్చినవారి పట్టికలు వారమునకొక సారియో, రెండుసార్లో ఆయాస్థానిక పత్రికలలో ప్రకటించుటకు ఆయా సంఘముల వారే యేర్పాటుచేసుకోవలెను. గుప్తదాతలుగా ఉండదలచినవారిపేర్లు బయట పెట్టబడవు. మొత్తములుమాత్రము పట్టికలలో చూపబడును. కేంద్ర సంఘమువారు కూడ 15 రోజుల కొకసారి మొత్తము వసూళ్లను పత్రికలలో ప్రకటించుచు, ఎప్పటికప్పుడు నిధి అభివృద్ధిని గురించి తెలుపుచుందురు. ఈ మహాకార్యమునట్ల పత్రికాధిపతులందరును సానుభూతితో సంపూర్ణ సహకారము చేయుచు విరాళముల పట్టికలను, సంఘముల ప్రకటనలను యథావిధిగా ప్రకటించుచుందురని నమ్ముచున్నాను.

ఈనిధిని గురించిన ఉత్తర ప్రత్యుత్తరములన్నియు "సెక్రెటరీ, కస్తూరిబాయి గాంధీ నేషనల్ మెమోరియల్ ఫండు, సింధియాహౌస్, బల్లార్డు ఎస్టేటు, బొంబాయి" అను విలాసమునకు జరుపవలెను. అక్కడ శ్రీ వైకుంఠ్, యల్. మెహతా, స్వామి ఆనంద్ గార్లు సంయుక్త కార్యదర్శులుగా ఉండి కార్యాలయపు పనులు నిర్వహించుచుందురు."

మన స్వాతంత్ర్యహక్కును ఎవ్వరూ అడ్డజాలరు

విషయనిర్ణయసభలో స్వామిజీ ప్రకటన

బెజవాడ అఖిలభారత కిసాన్‌సభ వివరాలు

బెజవాడ, మార్చి 12:

నేటి సాయంత్రం అఖిలభారత కిసాన్ కమిటీ (మహాసభ విషయ నిర్ణయ సభ) సమావేశమై 11 తీర్మానాలను చర్చించి ఆమోదించింది.

బడ్జెటులో కొత్తగా ప్రజలపై విధించిన విధింపులను తీవ్రంగా నిరసిస్తూ, పరులేకర్ యమ్. యల్. ఎ. (బొంబాయి కార్మిక నాయకుడు) విధింపుల ఖండన తీర్మానాన్ని ప్రతిపాదించెను. నిరుపేదలను ప్రజలను పీడించే నూతన బడ్జెట్ ప్రతిపాదనలు అత్యంత గర్హణీయమైనవనీ, ప్రస్తుత భారత పరిపాలకుల రాజనైతిక దివాలాకోరు నిత్తరవృత్తినే సూచిస్తున్నవనీ ఆయన ప్రకటించెను.

సింధు, సరిహద్దురాష్ట్రీయులలో పెనెన్నీ ఆస్థుల నిర్మాణం రైతురక్షణకై అవశ్యకమని రెండు తీర్మానములు ప్రతిపాదింపబడినవి. సింధులో జాగీర్దారులు జాగిరీ చట్టమును రద్దు లేక సవరింపు చేయించుటకై కొనసాగించు దుష్ప్రయత్నములను ఏకీభావంతో రైతులు ఎదుర్కొనవలెనని ఖాన్ (పంజాబ్) సూచించెను. సరిహద్దురాష్ట్రంలోని ప్రస్తుతస్థితి బానిసల పరిస్థితికి సమానముగ నున్నదనిఖుమ్‌పాల్ ఖాన్ (సరిహద్దురాష్ట్రం) చెప్పెను.

సమావేశం జాతీయగీతంతో ఆరంభమైనది.

అనేకులు కిసాన్ సభనుపీడికోయినప్పటికీ కిసాన్ సభ బలత్తరమైన ప్రజాసంస్థగా కార్యక్రమం కొనసాగిస్తూనే వున్నదని చెప్పి బంకింముఖర్జీ తన సభాధ్యక్షపదవిని విరమించినట్లు ప్రకటించెను.

'ప్రజాసేవయే పరమార్థము' గా గల స్వామిజీ అధ్యక్షతను స్వీకరించెను. గమ్యస్థానం చేరేవరకు ఆయన పట్టినపట్టు విడుపు!

సభాప్రారంభంలో మాతృశ్రీ కస్తూరిబాయి, ఆర్. యస్. పండిత్ గారల మరణమునకు, అనేకమంది కిసాన్ సేవకుల మరణమునకు చింతిస్తూ వారికుటుంబములకు సానుభూతిని ప్రకటిస్తూ తీర్మానములు ఆమోదింపబడినవి.

సభకువచ్చు ప్రయాణీకులను ఇబ్బందిపరచిన మద్రాసు, హైద్రాబాదు ప్రభుత్వముల ఉత్తరువులను ఖండిస్తూ ఒక్కొక్క తీర్మానంకలదు.

సోవియట్ యూనియన్, చైనాల పీడిత చూపులకు జోహారులు ప్రకటిస్తూ మరొక తీర్మానం సభలో ఆమోదం పొందినది.

హర్షధ్వనులమధ్య స్వామి సహజానందగారు అధ్యక్షస్థాన మలంకరించి యిట్లు ఉపన్యసించిరి. "నా చిన్నతనమునుండి భారతస్వాతంత్ర్యమే నా ఆదర్శమైయున్నది. 1927 నుండి నేను కిసానుల అభివృద్ధికిగాను పాటుపడుచున్నాను. దేశంలో రాజకీయప్రతిష్ఠంభన అవుదవుడు నామనస్సును కలచివైచుచున్నది. అయితే భారతీయుల స్వాతంత్ర్యహక్కునుమాత్రం ఎవరూ అడ్డలేరని నాకు తెలుసును. రష్యా, చైనా దేశాల ప్రజలు అభ్యుదయ మొందుచున్నారు. అదే రీతిని ఆ దేశాలకు సమీపముగా నుండు దేశాలు కూడా ఎందుకు అభివృద్ధి కాకూడదు?. మనము స్వాతంత్ర్యమును బడయుటకు ఎవరూ దీర్ఘకాలం అడ్డలేరు. కిసానుల అభ్యుదయమే నాయొక్క ఆదర్శం. అది సిద్ధించేవరకూ నేను కిసానుసభనిని వదలను"

జాతీయనాయకులను విడుదల చేయకుండా క్రొత్త పన్నులను విధించుటవల్ల ఇండియా ప్రభుత్వప్రాస్వదృష్టి ప్రదర్శన మవుతున్నదనీ, ఈ పన్నులు ముఖ్యంగా బీదలకు బాధాకరమనీ, జాతీయప్రభుత్వము కనుక యున్నట్లయిన అక్రమపన్నులు లేకుండా ఇంతకు నాలుగురెట్లు ధనము సేకరించగలుగుననీ పురలేకరుగారు చెప్పిరి.

కిసాను సభలో అన్ని పక్షములు పనిచేయుటకు అనుగుణముగా నిబంధనలు మార్చుటకుగాను ఒక కమిటీ నియమింపబడెను. ఈ కమిటీలో బంకిం ముఖర్జీ, నంబూద్రిపాద్, హోల్దార్ గార్లు సభ్యులు. అధ్యక్ష కార్యదర్శులు ఎన్స్ ఆఫీసియలు, సభ్యులు. నిపేదకను కమిటీవారు ఏప్రిలునాటికి సి. కే. సిక్ సమర్పించవలెను కిసానుసభవారు జులైనాటికి నిర్ణయములు చేయవలెను. వ్యవసాయ పనివారలస్థితి తెలుసుకొని వారిసక్రమ పద్ధతులో నడుపుటకు ఒక కమిటీ నిర్ణయింపబడెను. దీనిలో సందూరి ప్రసాదరావుగారు నంబూద్రిపాద్ మొదలయినవారు కలరు. కమర్షియల్ క్రాప్సు పరిశోధించి ఉత్పత్తిదారులకు అనుకూలముగా ఉండేటట్లు ధరలను పరిష్కరించుటకు ఒకమిటీ ఏర్పాటుకాబడింది. శ్రీ సందూరి ప్రసాదరావు మొదలైనవారు సభ్యులు. జీవితావసర వస్తువుల సరఫరా సక్రమముగా అడ్డంకులు లేకుండా జరుగుటకు కంట్రోలు పాపులు సక్రమముగా నడుపవలెనని చెప్పుచూ ప్రస్తుత ధరలు విపరీతముగా నన్నవనియు, కొబట్టి సహకారపద్ధతులమీద పీటికి పంపకము జరుగుటకు ప్రయత్నించుటకు కావలెనని హోల్దారుగారు ఓ తీర్మానమును ప్రతిపాదించిరి.

ప్రతినిధుల రాక

ఇంతవరకూ 290 మంది ప్రతినిధులు, 70 మంది అభిమానులువచ్చిరి. 107 గురు అఖిలభారత కిసాను కౌన్సిలు సభ్యులలో 70 మంది సభలో పాల్గొనిరి. బెంగాలు నుండి 50 మంది ప్రతినిధులు, 4 గురు అభిమానులువచ్చారు. ప్రతినిధుల సంఖ్యలో ఈ రాష్ట్రంవారి సంఖ్య పెద్దది. పంజాబునుండి అభిమానులు 10 మంది. స్త్రీ ప్రతినిధులు 35 మంది. ఇప్పటికి చివరికి వచ్చిన వారిలో ముఖ్యులు అధికారి, పరులేకర్ దంపతులు, మణిపూరు సంస్థానమునుండి పైకి పంపివేయబడిన అన్సాంప్రజామండలి నాయకుడు, మణిపూర్ సంస్థానాధిపతి దగ్గర బంధువు అయిన త్రోబణసింగు పరిహద్దురాష్ట్రములనుండి ఖాన్ ఖాన్ గ్రూపు, బొంబయి, పంజాబులనుండి నవ్వరకృషీవలుల వచ్చినవి. బెంగాలు తరవాత పంజాబు ప్రతినిధుల సంఖ్య ఎక్కువగా ఉంది. వీరి సంఖ్య 22 ఇద్దరు అభిమానులు. తరవాత వీరారు. ఈ ప్రతినిధులు 13, 8 మంది అభిమానులు. కేరళ ప్రతినిధులు 14 మంది ఇద్దరు అభిమానులు. తమిళనాడు 8 ప్రతినిధులు 7 గురు అభిమానులు. దీహాయి ప్రతినిధులు 5 గురు, 14 అభిమానులు. ఆంధ్ర ప్రతినిధుల సంఖ్య 140 అభిమానులు 40 మంది.

హూకాంగ్ లోయలో శత్రుతిరోగమనం

2 వేలమంది శత్రువులు హతులైరి

న్యూఢిల్లీ, మార్చి 12:

హూకాంగ్ లోయలోని అడవులలోనూ, మెయింక్వాన్ వాలాబం గ్రామముట్టడులలోనూ రెండువేలమంది శత్రువులు నిహతులైరి. చైనా టాంకు దళములు అమెరికన్ సేనాని ఆధిపత్యమున మెయింక్వాన్, వాలాబం గ్రామముల ఆక్రమణలో అమెరికను కాల్బలములకు చక్కగ తోడ్పడినవి అని ఆగ్నేయ ఆసియా కమాండు కార్యాలయప్రకటన తెలుపుతోంది.

గిన్నెగా, పాయ్యా లెలాన్ గాలకు దక్షిణమునను హూకాంగ్ లోయకు పశ్చిమప్రాంతమునకు తిరోగమన మార్గమును బట్టిన జపాను సేనలను మిత్రసేనలు చెన్నంటి తరుముచున్నవి. వాలాబంకు 4 మైళ్లు తూర్పు నాంగ్ కాంగ్ గా ప్రాంతమున చైనాసేనలు ముందంజ వేయుచున్నవి. వాలాబంకు దక్షిణదిశను మిత్రసేనలు నాంప్రాంక్ నదివిడాటి కామియాంగ్ రహదారిని చేరించినవి. ఈ సేనను ఉత్తర దక్షిణముల శత్రువులు తాకిరిగాని మిత్రసేనల ధాటికు నిలవలేకపోయిరి.

10 వ తేదీన ఆరకాన్, కలదాన్, చిండ్విన్, ప్రాంతములందునూ, వాయవ్య బర్మాయందునూ శత్రుస్థావరములపై మిత్రవిమానదాడులు జరిగినవి.

ఉత్తరబర్మాలో భూసేనలకు అనుసరణముగ మిత్రవిమానములు శత్రుస్థావరములపై పనిచేసినవి. ఒక స్ట్రీమరునకు ఒక టైలునకు బబ్బు తగిలెను. ఈ చర్యలన్నిటియందును 8 మిత్ర విమానములు మాత్రము కనిపించుటలేదు.

రెండు జపాను నౌకల ముంపు

వైస్రాయి పసిఫిక్, మార్చి 12:—

హోలాండియా (న్యూగినీ) ప్రాంతములో రెండు జపానుసరకునౌకలను మిత్రవిమానములు ముంచినవి. మిత్రవిమానములు రాబాల్ లోని విమానాశ్రయములపైనను, ఇతర ప్రాంతములను బాంబులను వర్షించెను. అని మెకార్థర్ కార్యాలయప్రకటన తెలుపుతోంది.

రాజప్రతినిధి రాక

కరాచీ, మార్చి 13:—

నేడు వైస్రాయిగారు ఇక్కడికి వచ్చిరి.

చైనా ఐక్యము

చైనాశాసనసభాధ్యక్షుని ఉద్బోధ

చుంకింగు, మార్చి 13:

సన్ యాటుసేన్ స్మారకసభకు ఒక సందేశమును బ్రాడ్‌కాస్టుచేయుచు చైనాశాసనసభాధ్యక్షుడు డా॥ సున్ ఫో గారిట్లు చెప్పిరి:-

జాతీయప్రభుత్వమునకును చైనాయందలి కమ్యూనిస్టులకును 20 సం॥ నుండి యుద్ధమేర్పడిన తరువాతను రక్తపాతములేకుండ పరిష్కరింపకోన వీలగును. పరిష్కరించుకొనవలెను. కమ్యూనిస్టులు బహిరంగముగా చెప్పుచున్న మాటలను ఆచరణయందుంచి తమ సైనికదళములను జాతీయ సైన్యములో లీనముగావింపవలెనని మార్షల్ చాంగ్ కై షేకు క్రింద పనిచేయుచున్న జాతీయ ప్రభుత్వం కోరుచున్నది. వాయవ్య చైనాలో కమ్యూనిస్టులకు పట్టుగొమ్మయగు ఏనానులోను, చాటుమాటు యుద్ధసైనికులు పనిచేయుచున్న యితర ప్రాంతములలోను కమ్యూనిస్టులు పరిపాలనమునకై ప్రత్యేకసంస్థల నేర్పరిచిరి. ఈ సంస్థలను వారు జాతీయ ప్రభుత్వ విధానమునందు లీనముచేయవలెనని జాతీయప్రభుత్వము కోరుచున్నది. ఇట్లు చేసినయెడల సంపూర్ణముగ జాతీయైక్యమేర్పడును. తమకు రాజకీయ స్వాతంత్ర్యముండవలెనని యితర చిన్న రాజకీయ పక్షములతోబాటు కమ్యూనిస్టులు కోరుచున్నారు. వారికి కావలసిన దంతమాత్రమేదైనయెడల వారి కది మొదటకు లభ్యము కాగూడదనో తెలియదు. క్రమబద్ధముగ పరిపాలనలో వారికి కావలసినది లభించును.

అసాంపై బాంబులు

న్యూఢిల్లీ, మార్చి 13:

మార్చి 12 వ తేదీని కొన్ని శత్రువిమానాలు అసాంలో శిల్చార్ ప్రాంతంమీద బాంబులు వేసినవనియు జనసమ్రం ఆస్తి నష్టం అత్యల్పమనియు ఒక అధికార ప్రకటనగా వింపబడెను. అ. ప్రె.

రూజ్‌వెల్టు నివేదిక

1 వ పేజీ తరువాయి

విలువగల ఖరీదులు, మందుగుండుసామాను యుద్ధద్రవ్యాలు ఎగుమతి అయినవి. అమెరికా అరువు కవులు అగ్రిమెంటుప్రకారం బంపిన ద్రవ్యాలతో భారతదేశం బ్రహ్మాండమైన సైనికకేంద్రంగా తయారైంది.

రూజ్వెల్టు అధ్యక్షులు ఈ యుద్ధంలో వివిధరంగాలలో భారతసైనికుల ప్రతాపాన్ని ప్రశంసిస్తూ జపానుపై పోవున్న పెద్ద దండయాత్రలకు ఇంకెందరో సన్నద్ధులౌతున్నారన్నారు.

అరువు కవులు ప్రారంభమైననాటి నుంచి గత సాలు అంతం దాకా ఇండియాకు 25 కోట్ల డాలర్ల విలువగల వ్యవసాయపు సరుకులు పంపబడినవి. అంతే గాకుండా ప్రయాణసౌకర్యములకు వార్తల రవాణాసౌకర్యములకు, ఇతర నిర్మాణకార్యములకు అవసరమగు సరుకులుగూడా పంపబడినవి. యుద్ధావసరాలవల్ల ఏర్పడిన భారాన్ని పైత్వేలు తట్టుకోవటానికిగాని ఇంజన్లనూ, సరకులు తీసుకుపోవు బండ్లను పంపితిమి. 40 వేల ట్రక్కులను ఇతర అవసరాలనుగూడా పంపితిమి. విమానాశ్రయాల నిర్మాణానికి, బారకీసులు, మిలిటరి రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిర్మాణ సరంజామానూ సిమెంటు తయారుచేసే యంత్రాలను ఎగుమతి చేసితిమి. కొన్ని యంత్రపు పనిముట్లను, ఆయుధద్రవ్యోత్పత్తికి అవసరమైన పుక్కు, రాగి, అల్యూమినియం, తుత్తునాగము మున్నగు ముడిపదార్థాలనుగూడా పంపితిమి. ఒక కోటిడాలర్ల విలువగల యంత్రసామగ్రి పంపితిమి. ప్రస్తుతము భారతదేశము ద్రవ్యానికి యంత్రసామగ్రి నంతను మన దగ్గరనే కొనుచున్నది.

భారతదేశపు ముడిపదార్థాల ఎగుమతులు మిత్రరాజ్య యుద్ధయత్నాలకు ఎంత

గుంటూరుజిల్లా రైతుసభ

యడ్లపల్లిలో సమావేశం

(స్వకీయవిలేఖరి) 17/2

తెనాలి, మార్చి 12:

తెనాలితాలూకా "యడ్లపల్లి గ్రామంలో 10 తే గుంటూరుజిల్లా రైతు మహాసభ శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడు (జమీన్ రైతు పత్రికా సంపాదకులు) గారి అధ్యక్షతను జరిగింది. పల్నాడు, సత్తెనపల్లి, ఒంగోలు, గుంటూరు, తెనాలి, రేపల్లె మొదలగు వివిధతాలూకాలనుండి రైతులు, ప్రతినిధులు వచ్చారు. మధ్యాహ్నం శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను విషయ నిర్ణయసభ జరిగినది.

ముఖ్యములగు తీర్మానములు గావింపబడెను.

జమీన్ రైతు పత్రికాధిపతులు శ్రీ నెల్లూరు వెంకట్రామా నాయుడుగారి అధ్యక్షతను మహాసభ ప్రారంభింపబడెను. ప్రథమమున శ్రీ నాగళ్ల కృష్ణయ్య (గాంధి) గారు జాతీయజండా ఎగురవేసిరి. ఆహ్వానసంఘం తరఫున ప్రతినిధులను, అధ్యక్షులను, ఇతర రైతాంగమును ఆహ్వానించుచు, అలపర్తి నాగభూషణంగారు యుద్ధం వలన రైతులు పడుచున్న ఇక్కట్టులను గురించి, అదనపుపన్ను భారమును గురించి, వివరించి, రైతులు తమ నిత్యజీవితావసరములకు నేద్యమును నిర్విఘ్నంగా సాగించుట కవసరమైన పనిముట్లకొరకు ఎంత అవస్థపడుచున్నారో తెలియజేసి ప్రభుత్వంవారీవిషయంలో రైతాంగమునకు ఒసగవలసిన సహాయమును గురించి ప్రసంగించిరి.

శ్రీమతి గోగినేని భారతీదేవిగారు సభ ప్రారంభోత్సవమును జరిపిరి.

జమీన్ రైతు పత్రికా సంపాదకులు నెల్లూరు వెంకట్రామానాయుడుగారు తమ యధ్యక్షోపన్యాస మొసంగుచు, భారత రైతు పుద్యమము, పుట్టుక, పెరుగుదల, అందు ఆంధ్ర రైతాంగపు ప్రత్యేక కృషిని గురించి, సమగ్రంగా తెలిపినమీదట 1940 లో పట్నాలో జరిగిన అఖిలభారత కిసాన్ సభనాటినుండి, నేటివరకు అఖిల భారత కిసాన్ సభయందు కలిగిన మార్పుల గురించి, 1942 లో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం అఖిలభారత సంస్థనుండి విడిపోయి, నిబంధనావళిని తాత్కాలికంగా రద్దుచేసి, ఏజెంట్లద్వారా రైతుసంఘ వ్యవహారములను జరుపుటకు గల కారణములను విశదీకరించిరి.

తిరిగి నేడు రాష్ట్ర రైతుసంఘమును పునరుద్ధరించుటకు ఏర్పడిన అవసరమును గురించి ప్రసంగించుచు "ఒక వంక దేశంలో కరువు కాటకాలు విలయనృత్యం సల్పుతున్నాయి. మేకొక వంక రైతుల పేరుతో రైతాంగ వంచన పెచ్చరిల్లుతున్నది. రైతులపేర జాతీయ నాయకత్వము అజ్ఞాతవాసంపాలు చేయబడుచున్నది. ఈ కుట్రను రైతుసేవకులు సాగనివ్వరునా? ఈ జాతీయవంచనను సహించగలమా?

"చాలామంది రైతునాయకులు, జాతీయ సేవకులుమాత్రమే గాక, వందలు వేలుగా స్వాతంత్ర్యారాధకులు ఇంకా జైళ్లల్లోనే వున్నారు. మన జాతీయాశయం ఇంకా దూరంలోనేవుంది. ఐనా ఈనాడు ప్రత్యేకంగా రైతాంగవంచన, పరోక్షంగా జాతీయవంచన జరుగుటను ఏ జాతీయవాది, ఏ రైతు సేవకుడు సహించగలడు? రైతుల అభ్యుదయమే జాతీయాభ్యుదయం. కావుననే రైతు సంఘాలను పునరుద్ధరించుట ద్వారా రైతాంగాభ్యుదయానికి పాటుపడాలని రాష్ట్ర రైతుసంఘం కార్యవర్గం రైతు సేవకులను హెచ్చరించింది" అన్నారు.

ప్రసంగాన్ని ముగించుతూ అధ్యక్షులు రైతుల నిలా హెచ్చరించారు. "మనలో మనకు ఎన్ని విభేదాలున్నా వ్యక్తిద్వేషాలున్నా, ఈ జాతీయ సంక్షోభకాలంలో వాటన్నింటినీ విస్మరించుదాం. ఐక్యమై దేశానికి స్వేచ్ఛ ముక్త అయిన రైతు సేవ చేద్దాం. ఆహార సంక్షోభాన్ని, జాతీయ విద్రోహాన్ని రైతాంగ వంచనతాన్ని దెబ్బకొట్టుటా మన పవిత్ర శపథాన్ని చేరుకుందాం."

తరువాత ఈమధ్యనంటే శివమూర్తి, గోగినేని లక్ష్మీనారాయణగార్లు రైతులకర్తవ్యం గురించి ఉపన్యసించారు.

శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు మాట్లాడుచు అఖిలభారత కిసాన్ సభలో ప్రస్తుతం కమ్యూనిస్టులు యెక్కువగా నున్న కారణమున రైతుసంఘము విడిపోయి ప్రత్యేకముగా ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము పేరుతో రిజిష్టరు గాబడినదనియు మొదలగు విషయములు ముచ్చటించిరి.

ఆర్. యస్. పంకిట్, కస్తూరిబాయి గాంధీ మరణములకు సానుభూతి తీర్మానముల గావించిన మీదట వెజవాడలో జరుగు కమ్యూనిస్టు కిసానుసభను గురించి, ఇకర రైతాంగ సమస్యల గురించి ప్రధాన తీర్మానముల గావించిరి.

గుంటూరు మునిసిపల్ ఆఫీసులో మార్కెటుకొరకు, బస్, పశువులు వేళ్లంపాట 2 వ తేదీ జరుగును. 1944-45 సం 4,007 గా నిలుగుచున్న పురపాలక సంఘమునకు వచ్చు నవే 1944-45 బడ్జెటులోని లోటును భర్తీ చేయుటకు పన్ను అధికంచేయ వలసరంచక బాయింది. ఈ ఆదాయాభివృద్ధికి కమీషనరుగారు కృషి చాలావరకు పనిచేసింది.

గుంటూరు మిల్లు యజమానుల సభ

తీర్మానములు

(స్వకీయవిలేఖరి)

12 గుంటూరు, మార్చి 11:—

యలవర్తి శ్రీరాములు చౌదరిగారి యధ్యక్షతను ఇక్కడ 9, 10 తేదీలందు సమావేశమైన గుంటూరుజిల్లా రైసుమిల్లు యజమానుల సభలో, "గుంటూరు జిల్లా రైసుమిల్లు అందు కంపెనీల సంఘం"ను ఏర్పాటు చేయుటకు తీర్మానించి, యలవర్తి శ్రీరాములు చౌదరిగారిని అధ్యక్షులుగానూ, అరవపల్లి వెంకటరావుగారిని వైస్ ప్రెసిడెంటుగానూ, జాలయ్యగారిని ప్రధాన కార్యదర్శిగానూ, పాములపాటి అంకినీడుగారిని సంయుక్త కార్యదర్శిగానూ, తటవర్తి అచ్చయ్యగారిని కోశాధికారిగానూ ఎన్నుకొన్నారు. 16 మంది కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోబడినారు.

గుంటూరు జిల్లాలో ఆహారధాన్యముల ఉత్పత్తి లెక్కలు తయారుచువరకూ ధాన్యం కొనగోలు అధికారులు ఏవిధమైన ధాన్యమునూ కొనుగోలు చేయరాదు.

ధాన్యం కొనుగోలు చేసిన తరువాత డబ్బుచెల్లించుటలో జరుగు ఆలస్యమును నివారించవలసిందనీ, అది జరుగనిపక్షంలో అట్టి మొత్తంమీద నూటికి 6 రూపాయిల వడ్డీ చెల్లించవలసిందనీ కోరుచున్నారు

మిల్లుల వర్కింగుకు అవసరమైన సామానులు, నూనె వగైరాల ధరలు విపరీతంగా పెరిగి మార్కెటులో సరిగ్గా దొరకక మిల్లుల వారు అవస్థలపాలగుచున్నందున, ధరల నిర్ణయించి, యజమానులకు సప్లయి చేయుటకు ప్రభుత్వంవారు వెంటనే పూనుకోవాలి.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మార్కెటులో ధాన్యం దొరకుటలేదు. మిల్లుల వారూ హెచ్చుధరలకు గాని హెచ్చుధరలకు అమ్ముట తప్పనిసరి యగుచున్నది మిల్లు యజమానులు విపరీత లాభములను బొందుచున్నారను అపోహను తొలగించుటకుగానూ, సరిగంగా నూటికి వకరూపాయి లాభంవచ్చు ఏ పద్ధతిని అయినా అనుసరించుటకు మిల్లుయజమానులందరు సిద్ధముగా నున్నారు.

సీలులు, మిలిటరీ సప్లయిలకు కొన ధాన్యంపై గ్రేయింగుపర్చేసింగ్ ఆఫీసరులు విక్రయపన్ను ఇచ్చుటలేదు అందువలన మిల్లులకు నష్టం కల్గుచున్నందున సేల్సుటాక్సును ఇవ్వనవలసిందని ప్రభుత్వమును కోరుచున్నారు.

సీలు సప్లయిను కమీషనరుగారిచే 11 వ జనవరిన 1942 ఫుడ్ గ్రెయిన్ కంట్రోలు ఆర్డరును అనుసరించి జారీచేయబడిన నోటీసులోని నిబంధనలను బహిరంగపరచుటకు, ధాన్యములో చాలా విధములగు రకములుండి, ధరలు తేడాలు ఉండుటచే, సాధ్యపడుటలేదు. కనుక ఆ నోటీసును రద్దు చేయవలసిందని ఈ సభవారు తీర్మానించుచున్నారు.

ప్రస్తుతం అమలులోవున్న దేశరక్షణ నిబంధనల చట్టప్రకారం స్వల్ప అంశములందు తెలియక పొరపాటుపడినను, కమర్షియల్ టాక్సు డిపార్టుమెంటువారు జరుపు చర్యలమీదను, కలెక్టరువారు పార్టీకి నోటీసు ఇచ్చి విచారించినమీదటగాని ఏ విధమైన చర్యలు జరుపవలదని ఈ సభవారు కలెక్టరుగారిని కోరుచూ తీర్మానించారు.

మరికొన్ని ఇతర తీర్మానములు గావింపబడినతీపు సభ ముగిసింది.

పంచాయతీలు 2

గుంటూరుజిల్లాలో పల్లి కొండ పంచాయతీ బోర్డు, రాచూరు పంచాయతీబోర్డుల సరిహద్దులను మార్చినట్లు యీవారం గెజిటులో ప్రకటించబడెను.

విశాఖపట్నం జిల్లాలో పాలకొండ తాలూకా గెట్టి మంగలాపురము పంచాయతీ బోర్డు అధ్యక్షుని, నెల్లూరుజిల్లాలో దేవరాయపల్లి పంచాయతీబోర్డు అధ్యక్షుని ప్రభుత్వంవారు తొలగించిరి.

తిరుపతిలో పాకిపనివాళ్లసమ్మె 1½

7-వ తేది సాయంత్రమును, 8 తేది ఉదయము తిరుపతి పురపాలకసంఘ పాకిపనివాండ్రు పనికిరాలేదు. దీనికి కారణం వాళ్లకు బియ్యము యివ్వలేదట. ఈ దినము వాళ్లకు తగు యేర్పాట్లు చేసినందువలన పనికి మధ్యాహ్నము వచ్చిరి. జిల్లా కలెక్టరుగారు వీళ్లకు అప్పుపై, బియ్యము యిచ్చుటకు యేర్పాట్లు చేసిరని తెలియుచున్నది.

తిరుపతి దేవస్థాన సంఘం

తిరుమల తిరుపతి దేవస్థానం సంఘం సభ్యులుగ ది. బ, యం. రామకృష్ణారెడ్డి యం యల్. సి. గారు (చిత్తూరు) రా. శా., కోకా అప్పారావునాయుడుగారు (శ్రీకాకుళం) నియమింపబడిరి.

పెడ్యూలు జాతుల ఫెడరేషను

ఈ జిల్లాలో సత్తెనపల్లియందు పెడ్యూలు జాతుల ఫెడరేషను అను పేర ఒకసంస్థ స్థాపింపబడెను. అది అఖిలభారత పెడ్యూలు జాతుల ఫెడరేషనుకు అనుబంధంగా నుండును. (అ. ప్రే.)

శ్రీకాకుళం తుపాను నష్టనివారణము

10

శ్రీకాకుళం డివిజన్‌లో గత అక్టోబరు నెలాఖరున పెట్టినతుపానువల్ల బాగా దెబ్బతిని నష్టపడి సహాయమునకు తగు యిండ్లు శ్రీకాకుళంతాలూకాలో 14,800 లును, నరసన్నపేట తాలూకాలో 10,000 లును, పాతపట్నం తాలూకాలో 200 లున్నూ, షుమారుగ నున్నవనియు, వాటికి ప్రభుత్వం వారు యిచ్చిన గ్రాంటు నందు గృహనిర్మాణ సామగ్రి నిమిత్తము శ్రీకాకుళం తాలూకాకు రు67,385/-లును నర్సన్నపేట తాలూకాకు రు15000/-లును దర్శిలా తిరిగి రు35000/-లున్నూ పాతపట్నం తాలూకాలోని యిండ్లకు రు1000/-లును, స్టాండర్డ్ క్లాత్‌ను అర్హులను బాధితులకు పంచుటకు గాను శ్రీకాకుళం తాలూకాలోనివారికి రు 6500/- లున్ను నరసన్నపేట తాలూకాలోని వారికి రు1400/- పాతపట్నం తాలూకాలోనివారికి రు100/- లున్ను ఖర్చు పెట్టుటకును శ్రీ సబు కలెక్టరుగారు నిశ్చయించినట్లును, శ్రీ కాకుళం తుపాను నష్టనివారణ సంఘమువారు తాము రాష్ట్రంలోను దేశంలోను వివిధవ్యక్తులు, మహారాజులు, సంఘములనుండి వసూలుచేసిన నిధిలో నుండి రూ 5000/- లు ఖర్చుతో శ్రీ ప్రభు తోడ్పాటుగల సహాయమున పాలకొండనుండి 400 ఇండ్లపైని 80000 లు వెదుర్లు గాలివానబాధితులకు సహాయముచేయుటకును నిశ్చయించిరి. శ్రీ విజయనగరము సబుకలక్టరుగారు విజయనగరం డివిజను చీపురుపల్లి తాలూకాలోని తుపాను నష్టనివారణ బాధితులకు తహశీల్దారువారి ద్వారా చీపురుపల్లి చుట్టుపట్లగ్రామాలలోని బాధితులకు 6,7 తేదులలోను, రణస్థలము చుట్టుప్రక్కలనున్న గాలివానబాధితులకు 18,19,20, తేదీలలోను పొందూరు చుట్టుప్రక్కల గ్రామాల బాధితులకు 27, 28, 29 తేదీలలోను ఆయా సెంటర్లకు చీపురుపల్లి, రణస్థలం, పొందూరు గ్రామములలో ప్రభుత్వం యిచ్చిన నిధిని పంచునని సూచిగా తెలియుచున్నది.

గాలివాన ఏరియాకు ప్రత్యేక వ్యవసాయ శాఖాధికారి

అక్టోబరు నెలాఖరున శ్రీకాకుళం డివిజనులో పెట్టిన తుపాను భీభత్సమువలన వ్యవసాయమునకు, వ్యవసాయదారులకు కలిగిన కష్టనష్టములను తెలుసుకొని వారి వారి వ్యవసాయము పునరుద్ధరింపదీయుటకై చిత్తనములు ఎరువులు వ్యవసాయ మరుపులకు అప్పులు, యిచ్చుటపగానూ లెక్కలు, జాబితాలను తయారు చేసి పనిచేయుటకు ప్రభుత్వంచే నియమింపబడిన శ్రీ బుంపు వెంకటరమణపంతులు గారు ఛార్జు తీసికొని కొన్ని గ్రామములు పర్యటించి నర్సన్నపేట జనిరి.

రాజమహేంద్రవరం 2

కోటిలింగాల పేటలో శ్రీ మోతా రామస్వామిగారి అధ్యక్షతను జరిగిన హరిజన సభలో పుపన్యసించుచూ నక్కా వెంకయ్యగారు "పూనా పొడంబడికను ప్రాణములతో నైనను సమర్థింపవలెను" అని హెచ్చరించిరి.

రాజమండ్రి దివ్యజ్ఞానసమాజం, రామకృష్ణసేవాసమితివారి యాజమాన్యమున ఏర్పాటు చేయబడిన సభలో బొంబాయి వాస్తవ్యులు ప్రొఫెసర్ డి. డి. కాంగాగారు ప్రస్తుతపరిస్థితులనుగురించి ఆహార సమస్యనుగురించి ఉపన్యసించారు.

మదరాసు హిందూ తియలాజికలు హైస్కూలు

హిందూ తియలాజికలు హైస్కూలు రజతవార్షికోత్సవం 11 తేది సాయంకాలం డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియారు, మదరాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల అధ్యక్షతను జరిగెను. హెడ్మాస్టరు కె.రంగస్వామయ్యంగారు వార్షికనివేదికనుదాఖలుచేసినట్లునందు విద్య నేర్పుటతోబాటు,దీనబంధు సంఘమొకటి స్థాపించి మానవసేవచేయుచున్నామనియు, యీసంఘానికి శ్రీమతి ఆర్. వెంకటసుబ్బరత్నమ్మగారు రూ5000 యిచ్చి, మధ్యాహ్నం పేదబాలురకు భోజనాలు పెట్టించగోరిరనియు తెలిపిరి.

అధ్యక్షులు ఉపాధ్యాయులను అభినందించి, హెడ్మాస్టరు ఈ యేడాది పింఛనుగైకొనుట విచారకరమనియు, వారు పాఠశాలను మంచిస్థితికి తెచ్చిరనియు తెలిపిరి. ఈ పాఠశాలయందున్న శిక్షణ, విద్యార్థుల క్రమశిక్షణ ప్రశంసార్హములు విద్యార్థుల మనోన్నతులు విపరీతంగా మారి పోరాటకీకులు పోతున్నపుడు యీసంస్థ అచలవంగా నుండుటం చెప్పకోదగ్గది. పెద్దంతోభయపెట్టే గోజులు పోయినవి. ఉపాధ్యాయులు తమ జీవితాదర్శంవల్లనే యిపుడు విద్యార్థులలో గురుభక్తి క్రమశిక్షణ ఆలవరచాలి, అని చెప్పి దీనబంధు సంఘ కార్యములను కొనియాడిరి.

క్వినైను

భారతీయ సైనికుల కుటుంబాలకు మలేరియా నివారణార్థ క్వినైను యిచ్చుటకు గాను ప్రతి జిల్లా బోర్డులు బోర్డునకు 5 వీసాలు క్వినైనుమందు ప్రభుత్వంవారు సప్లయి చేయుదురు.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

సహాయపేట 1"

గత 6 సంవత్సరాలుగా ఇచట హెడ్ పోస్టుమాస్టరుగాయుండి ప్రజామన్ననలందిన డాక్టరు శంకరయ్యగారిని తిరుచినాపల్లికి బదిలీచేసినారు.

నిడుబ్రోలు 1"

ఈరోజు సాయంత్రమున కుమద్రాసునుంచి వచ్చు గ్రాండ్ ట్రంకు యక్స్‌ప్రెస్ ట్రైంద షుమారు 30 సం॥ వయస్సుగల మనిషి స్టేషనుకు 3 ఫర్లాంగులలో పడి తలపగిలి వెంటనే మరణించెను. ఈ మరణించిన మనిషి యెవరైనదీ యే గ్రామస్థుడైనదీ తెలియదు.

నర్సాపురం 2

నర్సాపురం గ్రామ కౌపురస్తులు కొపనాడి సత్యనారాయణగారు యిటీవల శ్రేష్ఠరీ ఆఫ్ గవర్నమెంటు వారిని కలసికొని రాజోలుతాలూకా శంకరగుప్తము హరిజనకాలోనీ-ఆపలేటివు సాపైటీ భూముల పర్మనెంటు పట్టాలు విషయమునగురించిన్ని నర్సాపురంతాలూకా ముత్యాలపల్లి అగ్నికులక్షత్రియుల బంజరు భూములు యిచ్చే విషయము గురించి స్వయముగా మాట్లాడగా పిటిషను దాఖలు చేయమని చెప్పినారు.

కస్తూరిబాయి స్మారకనిధికి విరాళం 1"

కాకినాడ, మార్చి 11:—

శ్రీ॥ శ్రీ॥ కస్తూరిబాయి గాంధి స్మారకార్థం గత 5 వ తేదీనీ యిక్కడ పూరుదు వేల బీదలకు అన్నదానము జరిపెను. కస్తూరిబాయిగాంధి స్మారకనిధికి రూ 50 విరాళ మివ్వబడెను. (అ. ప్రే.)

సమావేశాలు 1"

రాయలసీమ కళాపరిషత్తు ప్రథమ వార్షికోత్సవం ఏప్రియల్ మాసాంతమున హిందూపురంలో జరుగును. చిత్రకళా నృత్యనాట్య ప్రదర్శనములు, పండిత గాయక సభలు జరుపబడును.

ఒంగోలు పశుప్రదర్శనం 1"

కారణాంతరములచే, ఈ నెల 14 వ తేదీన ప్రారంభం కావలసిన ఒంగోలు పశుప్రదర్శనం వాయిదా వేయబడినట్లు వచ్చిందని అగ్రహారంగు కమిటీవారు తెల్పుచున్నారు.

1½ వివాహములు

కాకినాడ వకీలు శ్రీ పొన్నాడ వెంకట్రావుగారి కుమార్తె శేషమాంబగారికిన్ని మంతిన సూర్యనారాయణమూర్తిగారి కుమారుడు రామారావుగారికిన్ని పొన్నాడ సత్యనారాయణమూర్తిగారి కుమార్తె సుభద్రాదేవికిన్ని బంగరకవి బాపిరాజుగారి కుమారుడు శుభంగరావుకున్ను తులిలో వివాహములు జరిగినవి.

1" జాగాబత్తుల చినసుబ్బయ్యగారు తమ కుమార్తెల, కుమారుని, తమ్మునివివాహములను బద్రమ తాలూకా పోలవరం గ్రామంలో జరిపిరి. ఆ సందర్భమున 400 మంది హరిజనులకు అన్నదానము చేసిరి.

శ్రీరంగపట్నంలో తనకాల మొగయ్యనాయుడుగారి కుమారుడు అప్పారావుకూ, మద్దాల సూరన్నగారి కుమార్తె పిరయ్యమ్మకు వివాహం జరిగింది.

నెల్లూరు మూలపేటలోని సుందరమహలునందు శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారి తృతీయ పుత్రిక అనసూయాదేవికిని, వ్యక్తిగత శ్రీ. యస్. నారాయణరెడ్డిగారి జ్యేష్ఠ కుమారుడు శ్రీ రఘునాథ రెడ్డికిని వివాహము జరిగినది. పలువురు కవులు, ప్రముఖులు కల్యాణ మహోత్సవమునకు హాజరైరి.

1" డాక్టర్ తెన్నేటి చలపతిరావుగారి అన్నకుమార్తె వెంకట దుర్గా రాజేశ్వరికిని, బొడ్డపాటి రంగారావుకును గత ఆదివారం వెజవాడలో వివాహం జరిగింది.

1" సత్తెనపల్లి తాలూకా పాకశాలా పరిపాలకుడు సి. యస్. శేషగిరిరావుగారి ద్వితీయపుత్రిక హనుమాయమ్మకును, టి. పరదరాజారావుగారికిన్ని వివాహము జరిగినది.

1½ చిత్తూరు జిల్లాబోర్డు అధ్యక్షులును, తిరుపతి దేవస్థాన కమిటీ అధ్యక్షులైన రావు బహదూర్ శ్రీ వారణాసి రఘునాథరెడ్డిగారి కుమారుడు రామచంద్రారెడ్డికిని, నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ రావు సాహెబ్, పి. గోవిందరెడ్డిగారి ద్వితీయ పుత్రిక పద్మావతమ్మకును వివాహము తిరుపతిలో జరిగింది.

1" సూర్యారావుపేట కౌపురస్తులు శ్రీ కటారి వెంకట సుబ్బయ్యశ్రేష్ఠిగారి పుత్రిక సుబ్బరత్నమ్మకును, వంకటగిరి కౌపురస్తుల కొమరుడైన చిన రూపనాథ శ్రేష్ఠిగారి కుమారుడు శ్రీ వెంకట సుబ్బయ్యకును వివాహము జరిగెను.

1" పత్తికశిఖామణి గ్రంథి అప్పలస్వామిగారి ద్వితీయపుత్రిక అన్నపూర్ణాంబకును కనిమెట్టి అప్పలస్వామిగారి తృతీయకుమారుడు సూర్యప్రభాకర్యాంబకును రాజమహేంద్రవరంలో వివాహం జరిగింది.

కెనడానుంచి కరాచీకి 41 గంటలు

తూర్పు కెనడానుంచి ఒక కొత్త లీజు లేటరు బాంబరు కరాచీకి 49 గంటల 22 నిమిషాల్లో చేరింది. మొత్తం 8500 మైళ్లు

కాంగ్రెసుకు పార్లమెంటుఆహ్వానం

అమెరికా కాంగ్రెసు కొందరు ప్రతినిధులను బ్రిటిషు పార్లమెంటుకు పంపవలసిందని, కాంగ్రెసును పార్లమెంటు ఆహ్వానించవలెనని ప్రతిపాదిస్తూ కామన్సులో, తీర్మానము నిర్వచుకుపోతున్నది.

ఒంగోలు పశువుల సంత అగిపోయింది

ప్లేగువ్యాధివలన ఒంగోలు పశువుల సంత, ప్రదర్శనాలు ఏప్రిల్ నెలకు వాయిదా వేయబడినవని తెలుపుటకు చింతిల్లుచున్నాను. ఎప్పుడు జరిగేదీ తరువాత తెలియజేయబడును

శ్రేష్ఠకటరి,

ఒంగోలు పశుప్రదర్శన సంఘము.

కావలెను

బళ్లారి, అనంతపురం, కడప, కర్నూలు, నెల్లూరు, జిల్లాలలో, జీతము కమీషను మీద పని చేయుటకు ఆర్డరు సైజర్లు కావలెను. వివరములకు:

ఆంధ్ర ఆఫీసు:

ది న్యూఏషియాటిక్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్, బెజవాడ.



"లాభంలేదు! నాశక్తి ఉడిగింది!"



నేను పూర్తిగా అలిసిపోయినాను. సరిగాఆడలేను. నామీలంగా నీఆటకూడా పాడవుతుంది అని తనస్నేహితుడికి చెప్పగలవాడు నిజాయితీ మనిషి. అటువంటిధైర్యం మీకున్నదా? మీ శక్తి యావత్తూ ఉడిగిపోయిందని మీ. ఆఫీసు యజమానితో అసలు చెప్పగలరా?

రేపటికల్లా మరోమనిషికండి!

అలంబిక్‌వారి నెర్విటోన్ మిమ్ము ఇటువంటి దుర్గతినుండి తప్పక రక్షించగలదు. ఇంతకంటెకూడా ముఖ్యమైనదేమంటే, నిస్సత్తువ ఏర్పడి మీ ఆరోగ్యం భగ్నంఅయే చిహ్నాలు కనిపించినస్థితిలో అది మీకు నూతనారోగ్యమూ, శక్తి చేకూర్చగలదు. అది నరాలను సరిచెయ్యటంలో పెట్టిందిపేరు గనుక "నరాల మీద జీవించటం" అనే దుస్థితిని సరిచెయ్యగలదు. దుర్గత ఏర్పడేదరకూ అశ్రద్ధచేయక మీ ఆరోగ్యంలో లోపం కలిగినట్టు తోచినయెడల వెంటనే నెర్విటోన్ పుచ్చుకోటం ప్రారంభించి దానితోపాటు అధికంగా విశ్రాంతికూడా తీసుకోండి.

Alembic

నెర్విటోన్

నిస్సత్తువను హరించి బలంచేకూర్చును

అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ లిమిటెడ్, బరోడా

AL 214

శ్రీశైలక్షేత్రం

వసంత నవరాత్ర మహోత్సవములు

తారణ సైత్ర శుద్ధ పాడ్యమి (25-3-44.) మొదలు సైత్ర శుద్ధ దశమీ పర్యంతము (8-4-44) వరకు

శ్రీశైలక్షేత్రమందు

దేశా అరిష్ట నివారణార్థమును ప్రజాక్షేమార్థమై నాగప్రతిష్ఠ, రుద్రయాగము, చండీ హోమము మహాపూజలు జరుపబడును.

యాత్రికులకు శ్రీశైలక్షేత్రమందు తగు వసతులు యేర్పాటుచేయబడును.

కోటసంట్లు, 10-3-44.

పాణ్యం రామయ్య,

శ్రీశైల పరిపాలన సంఘాధ్యక్షుడు.

జీవితమనే పందెంలో—స్కూలు రోజులలో వలే—బహుమతులు ఎల్లప్పుడు—ఎవరి బలమైతే క్యాంగదో వారికే పోవును. కాబట్టి మీ కుటుంబములో అందరి బలమును దాగుండునట్లు చూడవలెను. దాల్డాతో సరియైన ఆహారమును తయారుచేసి వారికి యివ్వండి. దాల్డా విటమినులతో కూడి ప్రకృతి సిద్ధముగా బలము నివ్వగల ఆహారపదార్థములను మీ కొసగ కలదు. అది క్యాంగిపోనటువంటి బలమును, చెడనటువంటి మంచి ఆరోగ్యము నిచ్చుటలో తోడ్పడును.

దాల్డా పాంపాన్థమును పుస్తకము మీ దగ్గర వుండుటకు అవసరము (ఇంగ్లీషులో అచ్చు వేయబడినది). 150 వివిధ రకములైన ఇండియన్ తినుబండారములు తయారుచేయు పద్ధతులతో కూడినది. పుష్కలమైన విషయములంగల పుస్తకము. 4 అణాల బిళ్లలు Dept. A7 P.O. Box 353, Bombay కు పంపుడు.

DALDA VANASPATI

విటమిన్లతోనిండిన దాల్డా బలమునిచ్చు

అంతయు కారములలో కూడదని గ్యారంటీ—సీల్లు చేయబడిన టిన్నులలోనే అచ్చుబడును 1, 2, 5, 10 పౌండ్లు

వేవెల్ ప్రసంగంలో సామ్రాజ్యవాదం

లండన్ వామ్లింపత్రిక వ్యాఖ్య

లండన్, మార్చి 10:—

భారతశాసనసభలో వేవెల్ ప్రసంగం సామ్రాజ్యవాద సంప్రదాయానుగుణంగానే వున్నదని ముస్లిం పత్రిక 'ఓరియంటల్ పోస్టు' మార్చి సంచికలో వ్యాఖ్యానించారు ఈ పత్రిక సంపాదకుడు భారతీయ ముహమ్మదీయులు మహమ్మద్ అలీఖాన్. లండన్ నుంచి 'ఓరియంటల్ పోస్టు' వెల్వడుతుంది. "తను సూచించినవరతులకు లోబడితే, నాయకులను విడుదల చేస్తానని వేవెల్ ప్రభువు ప్రకటించెను" అని ప్రస్తావించి, ఆ పత్రిక ఇలా విమర్శించింది:

"సహకారం చేసే పక్షంలోనే నాయకులను జైలునిడిపిస్తామట. కాని వారు సహకారం చేసేది లేది ఈవరకే జైలాయికి తెలిసివుండవలసింది. నాయకులు ప్రభుత్వంపై సవాల్ చేసి, బ్రిటిష్ ప్రభుత్వపు కపటనాటకాన్ని గ్రహించి దాని మాటలకు మోసపోక, అంతకన్నా అవస్థలపాలు గావడమే మంచిదని వారు ఎంచుకున్నారు.

నిజంగా బ్రిటిషు ప్రభుత్వంవారి సహకారాన్ని ఆశించేపక్షంలో, అధికారాన్ని సంపూర్ణంగా దేశీయులకు అప్పజెప్పడం అవశ్యం. ఆవిధంగా బ్రిటన్ ఇండియాలో సమాన భాగస్వాములుగా ఆ గ్రేమెంటు ఘర్షణ్ఘోవచ్చును. అంతేగాని సగం సగం అధికారాన్ని అప్పగించి సహకారానికి ఆహ్వానిస్తే లాభంలేదు. భారతదేశంపై గల విధ ఆర్థిక భారములను దేశీయుల అసమ్మతితో భరించడానికి ఇదే మార్గం.

"యుద్ధానంతర పునరుద్ధరణలో స్వతంత్ర భారతదేశం చక్కగా తోడ్పడగలదు కాని నాయకులు జైలులో వుండగనే, సమాధానం కుదరగలదని బ్రిటిషుప్రభుత్వం విశ్వసించడం ఆత్మవంచనమే తాత్కాలిక భారత ప్రభుత్వానికి బ్రిటన్ అధికారం అప్పగించిన పక్షంలో, నిర్ణీతకాలంలోగా ఒక రాజ్యాంగ ప్రణాళికను సభ్యులు కలిసి సిద్ధం చేస్తారు. ఆ తాత్కాలిక ప్రభుత్వంలో ముఖ్య రాజకీయ పక్షములన్నిటి ప్రతినిధులు వుంటారు."

'లాఠీఛార్జి జరుగలేదు'

అమృతసరు సంఘటనపై పంజాబు ప్రధాని సమర్థన

లాహోరు, మార్చి 10:—

పంజాబు అసెంబ్లీలో నేడు ప్రభుత్వ పరిపాలనా వ్యవహారములను గురించిన సర్చలలో ప్రసంగించుచు పంజాబు ప్రధానియైన మాలిక్ ఖిజార్ హయత్ ఖాన్ త్వానా గారు గత డిసెంబరులో అమృతసరులో జరిగిన అఖిలభారత హిందూ మహాసభ సందర్భమునందు అధ్యక్షుని ఊరేగింపును చెదరగొట్టినప్పుడు ఇతర రాష్ట్రాల హింసువులకు కలిగిన గాయములకు ఒక వంక విచారమును తెలుపుచు, ఇంకొక వంక ఆ తప్పు ప్రభుత్వవిరోధులది కానియు, ఊరేగింపు లైసెన్సు మరతులకు విరుద్ధముగా ప్రవర్తించిన వ్యక్తులదే ఆ తప్పుతయు ననియు, అప్పటికిని లాఠీఛార్జీయేమియు జరగలేదనియు, దాదాపు లక్షమంది సమకూడిన ఆ సమావేశమును పట్టి మాటలతో చెదరగొట్టుటకు సాధ్యపడనందున వీలయినంతలో తక్కువబలము ప్రయోగించియే గుంపుచెదరగొట్టబడెననియు, ఇటువంటి విషాదకరమైన సంఘటన జరిగినందుకు చాల విచారపడుచున్నా ననియు తెలిపిరి.

మాజీ కలకత్తా హైకోర్టు ప్రధానన్యాయమూర్తి నిర్యాణము

లండన్, మార్చి 11:—

1905 నుండి 1916 సం॥ వరకు కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నుండిన సర్ లాన్సలాట్ సాండర్సన్ గారు మరణించిరి. కలకత్తాలో పని చాలించుకొన్న మీదట వారు ప్రీవీ కౌన్సిలులో న్యాయమూర్తియై ఇండియానుండి వచ్చు అపీళ్లను విచారించుచుండిరి. రాయిటర్.

బెంగాలులో మరణములు

కలకత్తా, మార్చి 10:—

1943వ సం॥న బెంగాలులో అన్నికారణములవల్ల 18, 73, 749 మంది మరణించిరి అనగా గత 5 సం॥ములలో సగటున మరణించిన వారి కంటె 6,88,846 మంది లేక 100 కి 55 వంతులు హెచ్చుగా మరణించిరి. అని బెంగాలు ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు. అ. ప్రె

ఐ.సి.ఎస్. ఉద్యోగికేసు 19.

రాజమహేంద్రవరము, మార్చి 10:—

శ్రీ టి యస్. స్వామినాథన్ ఐ. సి. యస్. గారి మీదను, రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుకోర్టు బెంచిక్లార్కు కె. అచ్యుత రామయ్యగారి మీదను లేబడిన కేసులో స్పెషల్ మేజస్ట్రేటు రావుబహదూర్ టి యస్. రాజమయ్యగారు నేడు ముగ్గురు సాక్షులను విచారించిరి.

రెండవ ముద్దాయి మొదట క్రాసుపరీక్ష ప్రారంభింపవలెనని ఒకటవ ముద్దాయి స్వామినాథన్ గారి పక్షమున దాఖలు చేయబడిన పిటీషనుమీద స్పెషలు మేజస్ట్రేటు గారు నేడు అర్డరువేసిరి. పిటీషనును డిస్మిస్ చేసిరి. పిటీషనును నిరాకరించుచు అవసరమయినచో రెండవ పర్యాయము క్రాసుపరీక్ష చేయుటకు ఒకటవముద్దాయి న్యాయవాదులకు అవకాశమిచ్చెదమని మేజస్ట్రేటుగారు తెల్పిరి.

గోకవరం కాపరస్థులరాలగు శ్రీమతి రెడ్డి లచ్చమ్మగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 54 వ సాక్షిగా పరీక్షించిరి. మూడు సంవత్సరముల క్రిందట తమ యింటిలో దొంగలు పడి నాల్గుకాసుల బంగారము, రెండు కమలాలు ఎత్తుకొని పోయిరనియు, యీ విషయమై గోకవరం పోలీసువారికి రిపోర్టు యిచ్చితి ననియు, యీ కేసును రాజమండ్రి సబ్ మేజస్ట్రేటుగారు విచారించి రనియు, నాటివరకు తమసొత్తు తమకు దొరలేదనియు సాక్షి చెప్పెను.

శ్రీ స్వామినాథన్ గారి పక్షమున న్యాయవాదులలో నొకరగు శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్యగారు గోకవరం కేసునకును, నేడు ముద్దాయి లమీద జరుగుచున్న కేసునకును సంబంధమేమి యో తెలుపమని పబ్లికు ప్రాసిక్యూటరుగారిని అడిగిరి. రాజమండ్రి సబుమేజస్ట్రేటుగారు 562 క్రిమినలు ప్రొసీజరుకోడ్డు సెక్షను క్రింద గోకవరంకేసును రాజమండ్రిజాయింటు మేజస్ట్రేటుగారికి పంపిరని పబ్లికు ప్రాసిక్యూటరుగారు తెలిపిరి.

రాజోలుతాలూకా ఆఫీసు గుమాస్తా శ్రీ చామర్తి సూర్యనారాయణగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 55 వ సాక్షిగా పరీక్ష చేసిరి. తాము ఆనవరి స్పెషల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటుకోర్టులో 1939 లో బెంచి గుమాస్తాగా నుంటిమనియు, అక్టోబరు డిసెంబరు 1939 లో ఎత్తివేసిరనియు, జిల్లాకలక్టరుగారి ఆర్డరుప్రకారము రికార్డులను, పెరమసెంటు అడ్వాన్సు 25 రూపాయలను రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటు గారికి వప్పగించుటకు 2-1-40 తేదీని తీసికొని వెళ్లితిమనియు, జాయింటుమేజస్ట్రేటు స్వామినాథన్ గారు రికార్డును, డబ్బును గుమాస్తా అచ్యుతరామయ్యగారికి అప్పగించమని చెప్పిరనియు (2 వ ముద్దాయి), అచ్యుతరామయ్యగారికి అప్పగించితి ననియు, స్పెషల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటుకోర్టు పెరమసెంటు అడ్వాన్సు రిజిష్టరులో డబ్బు ముట్టినట్టు అచ్యుతరామయ్యగారు సంతకము చేసిరనియు, పై సంగతులను జాయింటు మేజస్ట్రేటుగారితో చెప్పి సెలవు తీసికొంటి మనియు సాక్షి చెప్పెను.

క్రాసుపరీక్షలో 1940 జనవరి 2 వ తేదీ సెలవుకాదా యని ప్రశ్నింప జ్ఞాపకము లేదనిరి. 1940 జనవరి 2 వ తేదీని స్వామినాథన్ గారు సెలవులో వున్నారు కాదా యని అడుగ జ్ఞాపకము లేదనిరి.

ఆక్టింగు సబు ఇన్ స్పెక్టరు శ్రీ టి. సుబ్బారావుగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 56 వ సాక్షిగా పరీక్షచేసిరి. 1939 నవంబరు మొదలు 1941 డిసెంబరువరకు తాము రాజమండ్రిలో స్టేషను రైటరుగా నుంటిమనియు, ఆకాలములో రాజమండ్రి జాయింటుమేజస్ట్రేటుగారికోర్టుకు 3 పర్యాయములు పోలీసు కనిస్టేబిల్సు ద్వారా డబ్బు పంపితిమనియు, 1940 జనవరి 27 తేదీని స్వయముగా స్వామినాథన్ గారికి వంద రూపాయలనోటును బాఖలుచేతి నిచ్చితి ననియు, రసీదును తర్వాత పంపెదమని జాయింటుమేజస్ట్రేటుగారు చెప్పెనని యు, 1943 ఆఖరున మదరాసులో శ్రీసత్తల సత్యనారాయణగారిని (86 వ సాక్షి) శ్రీమామిడి వంకటేశ్వర్లుగారిని (41 వ సాక్షి) పరీక్షించితి మనియు సాక్షి చెప్పెను.

క్రాసుపరీక్షలో స్వయముగా స్వామినాథన్ గారికి వందరూపాయలనోటు యిచ్చినసంగతి జవరలడయిరిలో వ్రాసినదని నిది జ్ఞాపకములేదని సాక్షి చెప్పెను. స్వామినాథన్ గారి దస్తూరిని ఎట్లు గుర్తింపగలిగితిరని అడుగ తాము స్వామినాథన్ గారి కోర్టుకు రెండుమూడుసార్లు సాక్షిగా వచ్చితి మనియు, అందుచేత గుర్తుపట్టగలితి మనియు సాక్షిచెప్పెను. శ్రీ స్వామినాథన్ గారి కోర్టులో తమ రొక్కపర్యాయమైనను సాక్ష్యము యివ్వలేనిమాట వాస్తవము కాదాయని అడుగ సాక్ష్యమిచ్చితిమని సాక్షి చెప్పెను. ఇంకను క్రాసుపరీక్ష చేయగా బై ఆర్డరు అని గుమాస్తాల సంతకముతో వచ్చిన కాగితములను అంగీకరించు పద్ధతి వున్నదని సాక్షిచెప్పెను. వంద రూపాయలనోటు ఘయిలుమీద "ముట్టినది—గుమాస్తాకి ఘయిలు చేయుటకు యిచ్చినాను" అని స్వామినాథన్ గారు వ్రాసిన ముక్కల అర్థమేమని రెండవ ముద్దాయి అడుగ నోటు మధ్యవర్తి రిపోర్టు ముట్టినట్లు తమకు అర్థమగుచున్నదని సాక్షి చెప్పెను అంతట నేటికి విచారణ ముగిసెను

11 వ తేదీ విచారణ

మార్చి 11: నేడు మిస్వామినాథన్ గారికేసులో ప్రాసిక్యూషన్ తరఫున మరి ఇరువురు సాక్షులు విచారింపబడిరి.

మొదట పోలీసు కానిస్టేబిలు డి. సుబ్బారావుగారు తాము 1941 నవంబరు 20 వ తేదీన స్వయంగా స్వామినాథన్ గారికి 75 రూపాయలు ఇచ్చితిమని చెప్పినారు

2 వ ముద్దాయి అచ్యుతరామయ్యగారు, సాక్షిని క్రాసుచేస్తూ "మీరు సాక్ష్యం ఇవ్వడానికి వచ్చినపుడు, మంచి చెడ్డలు ఆలోచింపకుండా ముద్దాయి ఎట్టివాడైనను అతనిపై సాక్ష్యమిచ్చుటకు అలవాటుపడినారు గద్దా" యని అడిగిరి.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారిప్రశ్న కభ్యంతరపెట్టగా మేజస్ట్రేటు గారు "ఈ ప్రశ్ననిండా భూయిష్టమైనది. అట్టి ప్రశ్నలడుగరాదు." అనిరి.

నేటిరెండవసాక్షి జోస్యుల యజ్ఞనారాయణగారు తాము మేజస్టేరియల్ సమాస్తాకి అచ్యుతరామయ్యగారికి అసిస్టెంటుగా నుంటిమనియు, స్వామినాథన్ గారికి కావలసిన కిరాణాపరుకులను, మందులను, బజారు వర్తకులదగ్గరనుండియు, స్పెన్సర్ రిఫ్రెషుమెంటురూమునుండియు రెండవ ముద్దాయి ఆర్డరు ప్రకారం కొనుచుంటి మనియు, స్వామినాథన్ గారు తరచు తమ కారు డ్రైవరుల జీతములను అచ్యుత రామయ్యగారే ఇచ్చుచుండి రనియు చెప్పెను.

రివెన్యూబోర్డుమెంబరు స్టూవర్టు గారు, స్వామినాథన్ గారికిని, అప్పట్లో సర్కిలు ఇన్ స్పెక్టరుగానున్న శ్రీ యస్. కామేశ్వరరావు నాయుడుగారికిని ఏర్పడిన తగాదాల విచారించుటకు రాజమహేంద్రవరం వచ్చిరనియూ, విచారింపవలసిన సాక్షుల లిస్టును అప్పట్లో అక్కడ తహశీల్దారుగా నున్న విశ్వేశంగారికి ఇవ్వబడెననియు వారు శ్రీ స్వామినాథన్ గారికిచ్చి రనియు చెప్పిరి. "సామినాథన్ గారు నాకును రెండవ ముద్దాయి అచ్యుతరామయ్య గారికిని కబురంపిరి. ఎంత డబ్బయినా సరే ఇచ్చి సాక్షులను తిరుగదోలమని నా ఎదుట అచ్యుతరామయ్యగారికి చెప్పిరి. ఈ సందర్భమున అగు ఖర్చులనన్నింటిని తామిన్వగలమని స్వామినాథన్ గారు చెప్పిరి.

స్వామినాథన్ గారివకీలు సాక్ష్యమువభ్యంతరపెట్టెను. కోర్టువారికి అభ్యంతరమును అంగీకరింపలేను.

తరువాత యజ్ఞనారాయణగారు ఒక దీర్ఘవాఙ్మూలము మొసగిరి.

స్వామినాథన్ గారి తరఫున శ్రీ సోలిశెట్టి సోమేశ్వరరావుగారు యజ్ఞనారాయణగారిని క్రాసుపరీక్షచేయగా, హార్లిక్సు, గ్లాక్సో, బిస్కెట్లు, ఫానాపెట్టీస్ లను స్వామినాథన్ గారికొరకు కొనుచుంటిమనియు, బిల్లులు స్వామినాథన్ గారి పేరనే యివ్వబడుచుండెననియు, డబ్బును చెక్కుబురూపంలో స్వామినాథన్ గారు చెల్లుబడి చేయుచుండెడివా రనియు చెప్పిరి.

స్టూవర్టు విచారణ సందర్భమున ఏయే సాక్షులకు సొమ్ముఇచ్చిందీ చెప్పవలసినదని అడుగగా వక్క పేరుకూడా తమకు జ్ఞాపకం లేదని సాక్షిచెప్పెను. చిట్టెమ్మ 40 రూపాయిల చీర పుచ్చుకున్న స్త్రీని, విచారించలేదని సాక్షి చెప్పెను.

తరువాత రెండవముద్దాయి సాక్షిని క్రాసుపరీక్ష చేసెను.

తాము, రెండవ ముద్దాయియు ప్రతిరోజూ, రాత్రి వెళ్లి స్టూవర్టు విచారణ వివరములను స్వామినాథన్ గారికి తెల్పుచుంటిమనియు, పొకరోజున "డబ్బు అపరిమితముగ ఖర్చుచున్నదని చెప్పగా" ఎలాగో గడ్డుకోండి ఆఖరున ఇస్తాను. అవసరమైతే అప్పు చేయండి. లేదా ఆఫీసు డబ్బు ఖర్చు పెట్టండి" అని స్వామినాథన్ గారు చెప్పిరనియు సాక్షి చెప్పెను. బంగ్రోతు ఉస్మాను నిచ్చి 40 రూపాయల చీరను కొనిపెట్టమని రాజానగరమునకు రెండవ ముద్దాయి పంపిరని కూడా సాక్షి చెప్పెను.

ఇంకనూ ప్రశ్నింపగా స్టూవర్టు ఎంక్వయిరీ, కమిటీ సాక్షులతో వకనాడు స్వామినాథన్ గారును, అచ్యుత రామయ్యగారును, తామూ రాజమండ్రి స్టేషనులోని రెఫ్రిషుమెంటు రూములో కూర్చొనియుండగా సబ్ ఇన్ స్పెక్టరు నరసింహారావుగారు తమ్ము కనిపెట్టుచుండిరని చెప్పిరి. ఎ. సత్యవతి అను బెజవాడ కాపురస్తురాలు తమతో తరచుయుండెడిదని సాక్షి చెప్పెను. నేటికి విచారణ ముగిసింది. (స్వ. వి.)

బ్రతుకుతెరువు ప్రదర్శనం

రాజమహేంద్రవరము మార్చి 10:—

కోరుకొండతీర్థములో రాజమహేంద్రవర గ్రామ సేవాసంఘమువారు మార్చి 5 వ తేదీ మొదలు 9 వ తేదివరకు 'బ్రతుకుతెరువు' అను ప్రదర్శనమును జరిపిరి. చేతితో కాగితములను ఎట్లు తయారుచేయాలో, బట్ట ఏలాగున తయారు చేసికోవాలో యీ ప్రదర్శనములో చూపబడినది. పలువురు యీ సందర్భమున ఉపన్యసించిరి. స్వ. వి.

సెక్యూరిటీ ఖైదీల విడుదల

పూరి, మార్చి 8:—

బరంపురం జైలునుంచి ఏడుగురు పూర్తిజిల్లా సెక్యూరిటీ ఖైదీలు విడుదల చేయబడిరి.

భారత ప్రభుత్వ ప్రసారం, ప్రచారం

సర్ సుల్తాన్ అహ్మద్ సమీక్ష

న్యూఢిల్లీ, మార్చి 11.—

భారతప్రభుత్వ ప్రచారశాఖా మంత్రి సర్ సుల్తాన్ అహ్మద్ గారు, ప్రచార సలహాసంఘంవారి సభలో తమ భూతభవిష్యత్ కార్యక్రమాన్ని గూర్చి ఈక్రింది విధంగా వుపన్యసించారు:— దూరప్రాచ్య యుద్ధరంగంలో కలిగిన మార్పులతో బ్రాడ్ కాస్టింగ్ ప్రపంచంలోగూడా మార్పులు వచ్చినవి: ఇంతవరకూ జపానువారు చెప్పినది వినట మేగాని ఇక విసేశంశువాళ్లకు వచ్చింది. చెప్పేవంతుమనది: ప్రాచ్యప్రచారశాఖవారి సంప్రదింపుతో ఆల్ ఇండియా రేడియోవారు, జపాను, ఇంగ్లీషు భాషలలోనూ, దేశభాషలలోనూ ప్రసారంపనిస్తారు. ఇప్పుడుక్రొత్తగనెలకొల్పిన రెండు ట్రాన్స్మిటర్లతోసహా ఇమానంలో 7 ట్రాన్స్మిటర్లు పనిచేస్తయి. ఇవన్నీ ఒకఎత్తు. వీటికితోడు 100 కిలోవాట్ షార్ట్వేవ్ ప్రసారనిర్మాణము అంతా ఇంకోఎత్తు. జూన్మాసం ప్రారంభాలనుంచీ ఇది పనిచేస్తుంది. ఇది తాత్కాలికమైనదే కాదు. యుద్ధానంతరం గూడా చాలాప్రయోజనకారిగా వుంటుంది. జాతీయయుద్ధరంగం వుద్యోగులప్రచారం ఎంతవరకూ ఫలించింది అప్పుడే చెప్పే సమయం రాలేదు.

అయితే జపాను ప్రచారాన్ని ప్రజలు ఇంకా వింటున్నారా అనేది ఇప్పుడు మన ప్రశ్న. వింటూన్నట్లయితే వారు వాటిని వినకుండా మార్గాంతరాలను యోచించాలి. ఇక పత్రికలలో ప్రచురణ ఎంతమాత్రం మేము వదలలేదు, వదలరానిది చాలా కారణాలవల్ల మనం ఇచ్చినంత ప్రచురణవారు చెయ్యలేకపోతున్నారు. ఈ యుద్ధప్రచురణల బాధ్యత్వంలో గాని ప్రమాణంలో గాని మీ సలహాలు వినగోరుతున్నాను. ధరలకంట్రోలు కొన్నిచోట్ల బాగా పనిచేసింది. ఇంకా పని చెయ్యాలంటే ప్రజా సహకారంపై అంతా ఆధారపడివుంది. ప్రజలు డబ్బు ప్రభుత్వరక్షణ విధానాల్లో పొందుపరచుకొనేట్లు చూడాలి. రైలు ప్రయాణాలు అనవసరంగా చెయ్యకుండా ఎంత అవసరమో ప్రజలకు నచ్చజెప్పాలి. వీటి కన్నిటికి మించి యుద్ధాంతర పునర్నిర్మాణం మనకళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. ఇపుడు మంచిధైర్యంచేసి విధానాలు తయారు చెయ్యాలి. ఈ విషయం ఎంత త్వరితంగా మనం గుర్తిస్తే అంత మేలు.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 13:—

పేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెషినవప్పు టిలా మదరాసువెల రు. 77-8-0; ఆపీసువెల 76-4-0 లు 77-0-0 పేరుసెనగ నూనె(ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది)1 కి చెక్కురకం 178-0-0 ఎక్సుపెల్లర్ పేల్సులాక్సుతో సహా 181-0-0 182-0-0; పెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1 కి 19-8-9; కొబ్బరికాయలు (ఏలోసు రకం)1100 కి 130-0-0. 150-0-0; రెండో రకం కొరడాచేతి 95-0-0. 105-0-0; ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగల్ది 1 వ రకం 208-0-0

వక్కెర: కాన్పూరు 48-3-3. 49-8-3.

బంగారు, వెండి: నవరసు 1-కి (దోడు ధర) రు.49-1-6; నవరసు 1 కి (చిల్లరధర) 49-2-6; పెద్దా బంగారు తులం 71-7-0; గోల్డు మూసా తు॥ 1 కి 70-15-0; పీసువెండి తులము 100 కి (కెడి) 128-0-0; తులంవెండి 1 కి 1-4-6.

స్వదేశీ మిల్లునూలు: మధురమిల్లునూలు 20" నెం. (10 పౌనుల కట్ట) బూడిదెరంగు 15-4-0; 40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదెరంగు 11-6-0; 60 నెం. 11(5 పౌనులు) బూడిదెరంగు స్టాకులేదు 80 నెం (5 పౌనులు) 30-12-0

(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు 20½ కంబోడియా (10 పౌ॥ కట్ట) 14-6-0; 40 నెం కామధేను (10పౌ॥) 22-3-0; 60 నెం పయనీరు (5 పౌను) స్టాకులేదు 60 నెం యస్. కొత్తరి (11వ రకం) 21-8-0 60 నెం. అళగప్ప కాట్సిన్ (5 పౌను) 21-2-0 60 నెం. వసంత 5 పౌ॥కట్ట స్టాకులేదు 80 నెం పయనీరు (5 పౌనులు)స్టాకులేదు 80 నెం యితరరకాలు 30-12-0; 100 నెం పయనీరు స్టాకులేదు. డిటో యితర రకాలు స్టాకులేదు.

బొంబయి ధరలు

బొంబయి, మార్చి 13:—

జరిలా ప్రతి	మొన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
మార్చివాయిదా	445-12	447
మే	446-4	447
జూలై	450-12	452
సెప్టెంబరు	451-12	454-0
వెండి హాజరు	127-1	127-4
సెటిల్మెంటుబిలువాడా	123-9	124-0
బంగారు హాజరు	71-0-0	71-0-0
సెటిల్మెంటుబిలువాడా	70-15-9	71-0 0
నవరసు	49-2	49-3

న్యూయార్కు ప్రత్తి మార్కెటు

నివేదిక (ఆలస్యవార్త) న్యూయార్కు. మార్చి 11:—

న్యూయార్కు ప్రత్తి: మార్చి 21-19/21-19; మే 20-71/20-72; జూలై 20-09/20-09; అక్టోబరు 19-48/19-48; డిసెంబరు 19-24; 19-24 జనవరి 19-17/19-17 మిడ్లింగ్ హాజరు 21-68 మనెల (గరిష్ఠధర) 20 72 (కనిష్ఠధర) 20-65

మేనెల బాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల		20-65
నిన్న	..	20-60
నేటి ముగింపు వెల		20-71
నిన్న	..	20-65

దీన్ని మీరు చదవాలి! ముఖ్యమైన ప్రకటన!

ఇది లక్షలాదిప్రజలకు సహాయపడుతుంది

సౌఖ్యము, ధాతుపుష్టి, బలము, ఆరోగ్యములకు

పురుష్ యౌవనమాత్రలు 21 రోజులకు రు. 4—0—0.

వైపూతకు తైలము 21 రోజులకు రు. 4—8—0.

కేవలం జన్మనల్ల కలిగిండ్లిగాక మధ్య వచ్చిన సమస్తమైన నరాలబలహీనతకు యీమందులు పనిచేయును.

గ్యారంటీ చికిత్స:—సమందు పని చేయకపోతే, ఆవిధంగా ప్రమాణం మీద తెలిపినవారికి ఖరీదు పూర్తిగా వాపసుచేస్తాం.

ముఖ్యమైన నోటీసు:—నరాల బలహీనత గలవారికి మాత్రమే యీమందు పనిచేస్తుంది. గనేరియా మొదలైన సుఖరోగాలవ్యాధులకు మందిగుణ మిస్తుంది. అది శుద్ధమైన ఉష్ణరక్తాన్ని పట్టిస్తుంది.

పాతపటము మీదనున్న చేలరోలని ప్రశంసాపత్రాలలో కొన్ని యిట మాపబడినవి.

(1) మేనేజరు, మైసూరుకెమికల్, మద్రాసు:—"బాటాలలో దరూల్ షాఫా గోలియన్ ఆఫీసు చూచాను. మానవశ్రేయస్సుకోసం యీసంస్థ చేస్తున్న పనికి చాల సంతోషించినాను. వెయ్యికిపైగావున్న ప్రశంసాపత్రాలను నేను చూచాను"

(2) కేప్టెన్ బి. హెచ్. భార్గవ, ఎం.డి.డి.ఎస్., ఐ ఎం.ఎస్. రాణాఘుట్టనుండి:— సంసారసుఖము అనుభవింపలేనివారికి దీనిని నేను శిఫారసుచేస్తున్నాను. ఇది యెలెక్ట్రిసిటివలె పనిచేస్తుంది. నారోగులకు యెన్నో విదేశమందులు వాడానుగాని ప్రయోజనం లేకపోయింది. దేశీయమందుల్లో నాకు నమ్మకం లేకపోయినా యీమందు మహాత్మ్యం కప్పుకొనకతీరదు."

(3) రా॥ కెనియర్ కురుపాపారి కంధలంగి. "ఈమందు నారోగులకు బాగా పని చేసింది. పుంస్త్వహీనులకు, అకాలవృద్ధాప్యానికి, బలహీనతకు, యెంత వయస్సుగల వారికిగూడ తప్పక గుణమిస్తుంది."

(4) రా॥ బి. సాంబమూర్తి, ఎల్. ఎం. పి (రిటైర్డు) బెజవాడ:—"ఇంద్రియస్థిలనము మొదలైనవ్యాధులు గలవారికి యీమందు వాడాను. దివ్యంగా గుణం యిచ్చింది."

(5) హకీం, వైద్, పండిట్ ఏ. డి. శర్మ, బిజాట్:—"యౌవనోద్రేకంవల్ల ఆరోగ్యం చెడగొట్టుకొన్నవారి కిది వరప్రసాదం దీనితో సమానమయినది ప్రపంచంలో లేదు. దాన్ని యేరుతువులోనైనా వాడవచ్చును."

ఆర్డర్లు దిగువ అడ్రెసుపై యింగ్లీషులో వ్రాయుడు:

The Manager, DARUL SHAFA GOLIAN (Regd.) (A. P.)
P. O. Batala. PUNJAB.

నాన్కో

రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.

ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది.

మీ టైర్లు, కాన్వాసుయొక్క మొదటి పొర బయటపడకముందే, రీబిల్డింగుకు నాన్కో రబ్బర్ వర్క్సుకు పంపి జాగ్రత్త చేసుకొనండి.

దయచేసి ఖాళీసీసాలను వాపసుచేయండి!

మద్రాసు గవర్నమెంటు బ్రాండు షార్కు లివర్ ఆయిల్ యొక్క ఖాళీ పచ్చ సీసాలను, తిరిగి మరో నిండు సీసా కొనుక్కునేటప్పుడు, వర్తకులకు చెక్కుచెదరకుండా వాపసు చేయవలసినదిగా ఖాతాదారులను కోరడమైనది. అట్లువాపసుచేయబడు ప్రతి ఖాళీసీసాకు పెక్ లైట్ మాతలతో సరిగావున్నచో 4 అణాలు, పేలైట్ మూతలు లేకున్నచో 3 అణాలు చొప్పున రిబేటు యిచ్చుటకు డీలర్లకు అధికార మొసంగడమైనది. మీ సహకార మపేక్షింపబడుచున్నది.

"మద్రాసు గవర్నమెంటు బ్రాండు"

గవర్నమెంటు ఆయిల్ ఫ్యాక్టరీ, కాలికట్.





పేరర్ లూబా అండ్ కో, లిమిటెడ్., బొంబాయి అండ్ కలకత్తా.

పేజీలు 840 సంపూర్ణభక్తవిజయము వెల 6-0-0

మన ఆంధ్రు లెరుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యిందున్నవి. కావునే యిది సంపూర్ణభక్తవిజయము. హిందూదేశమంతయు తిరుగలేనివారును, అనేకభాష లెరుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును ఇది చదివినచో భక్తియొక్క సంపూర్ణత తెలిసికొనగలరు. దశసరికాగితాలు. కాలికోబైండు. రు 6/- ముందే పంపి రైలు స్టేషన్ తెలుపువారికి ఖర్చులుభరించి పుస్తకమంపెదము. సరస్వతీపవర్ ప్రెస్, రాజమండ్రి



Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T. Madras.